

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

'నాటు నాటు' ఆస్కార్స్‌లో ఉత్తమ సాంగ్‌గా అవార్డును గెలుచుకోవడం ద్వారా చరిత్రలో తన స్థానాన్ని స్థిరపరచుకుంది. ఇది బహుశా భారతీయ సినిమాకు ముఖ్యంగా తెలుగువారు దీనిని సాధించడం మరింత ప్రత్యేకమైనది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# ప్రహసనంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- చంద్రబాబు నాయుడు



- బోగస్ ఓట్లను అడ్డుకోవడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం
- అక్రమాలను ప్రశ్నించిన టీడీపీ నేతలు, ఏజెంట్లను అరెస్టు చేయడం దారుణం
- పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఎప్పటికప్పుడు చంద్రబాబు ఫోన్లు - చర్యలకు డిమాండ్
- పార్టీ కార్యాలయంలోని వార్ రూం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ నేతలు, అధికారులు కలిసి ప్రహసనంగా మార్చేశారని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఓ పక్క బోగస్ ఓట్లు, మరోవైపు టీడీపీ నేతలు, ఏజెంట్ల అరెస్టులతో ఎన్నికలల్లో నిబంధనలను, రాజకీయ పక్షాల హక్కులను పూర్తిగా పాతర వేశారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై పార్టీ కార్యాలయం లోని వార్ రూం లో ఉదయం నుంచి మినిట్ టు మినిట్ సమీక్ష చేశారు. పార్టీ నేతలు, జిల్లాలలో ఉన్న ఇంచార్జ్ లు, అభ్యర్థులు ఆయా ప్రాంతాల్లో ఘటనలపై అధినేతకు వివరించారు. పార్టీ నేతలు అక్రమాలపై రియల్ టైంలో సమాచారం అందించారు. ఆయా ఘటనలపై కడప, తిరుపతి, ప్రకాశం జిల్లా ఎస్పీలతో, తిరుపతి జిల్లా కలెక్టర్ తో చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన ఉల్లంఘనలను అధికారులకు వివరించి తక్షణ చర్యలకు డిమాండ్ చేశారు. పలు జిల్లాల్లో యథేచ్ఛగా వైసిపి వారు దొంగ ఓట్లు వేస్తున్నా,అధికార పార్టీ నేతలు దాడులు, అక్రమాలకు పాల్పడుతున్నా పోలింగ్ అధికారులు అడ్డుకోకపోవడంపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు ఇంత అపహాస్యం అవుతుంటే అధికారులు చర్యలు దిగకపోవడం దారుణం అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిబంధనలను ఉల్లంఘించిన ఘటనలపై ఎలక్షన్ కమిషన్ కు ఎప్పటికప్పుడు వరుసగా ఫిర్యాదులు చేశారు. ముఖ్యంగా తిరుపతిలో బస్సుల్లో, ప్రత్యేక వాహనాల్లో ఇతర

2లో

# 'అధికార' బరితెగింపు



- అపహాస్యం పాలైన పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియ
- అడుగడుగునా అక్రమాలే
- పోరాట పటిమ ప్రదర్శించిన టిడిపి శ్రేణులు
- కనీస పరువు కోసం వైసీపీ పాకులాట

శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో అధికార పార్టీ మరీ బరితెగించింది. పట్టభద్రుల తీర్పు తమకు వ్యతిరేకంగా రాగలదని అంచనా వేసిన అధికార పార్టీ పరువు నిలుపుకునేందుకు నానా తంటాలు పడింది. బోగస్ ఓట్లతో అక్రమాలకు తెరతీసిన వైసీపీ నాయకులు ఎన్నికలరోజు వారి విచ్చలవిడి నైజాన్ని ప్రదర్శించారు. అయితే చాలా చోట్ల వైసీపీ నేతల దౌర్జన్యాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు దీటుగా ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ చాలా చోట్ల అధికార పార్టీ కేవలం దొంగ ఓట్లనే నమ్ముకున్నది. ఒక భార్యకు 18 మంది భర్తలు ఒక కొడుక్కి 11 మంది తండ్రులు, ఇరుకుగదిలో 24 మంది పట్టభద్రులు, ఖాళీ జాగాలో మరో పదిమంది గ్రాడ్యుయేట్ లు, ఒకే ఫ్లాట్ లో 27 మంది డిగ్రీ చదివినవారు ఓట్లు నమోదు చేసిన అధికార పార్టీ నాయకులు పట్టభద్రుల నియోజకవర్గ ప్రతిష్టను దిగజార్చారు. ప్రచార సమయంలో అవినీతితో దోపిడీ చేసిన ధనాన్ని కట్టలుకట్టలుగా పంపిణీ చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి పార్టీ శ్రేణులతో ఓటర్లకు నగదు పంపిణీపై సమీక్ష చేస్తున్న వీడియో దృశ్యాలు వెలుగు చూశాయి. ఉత్తరాంధ్రలో నగదు పంపిణీని టిడిపి శ్రేణులు ముందుగానే పసిగట్టి అధికారులకు పట్టించారు. అయితే నగదు పంపిణీ అరికట్టే విషయంలో టిడిపి శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించి నప్పటికీ చాలా చోట్ల డబ్బు ను ఓటర్లకు అందజేశారు. పోలింగ్ రోజు వచ్చే సరికి అధికార పార్టీకి అసలు విషయం బోధపడింది. పట్టభద్రులు అందరూ తమ పట్ల కసిగా వున్నట్టు గ్రహించిన వైసీపీ నాయకులు ఎలాగైనా పరువు నిలుపుకునేందుకు తమ అధికారాన్ని ఉపయోగించుకున్నారు. తిరుపతి, కడప, ఒంగోలు వంటి చోట్ల బాహాటంగానే చేసేందుకు బరితెగించారు. అయితే మూడు ప్రాంతాలలోనూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రాణాలకు తెగించి ఎదురు నిలిచాయి. కడప జిల్లా పులివెందులలో ఎమ్మెల్సీ బిటెక్ రవి అడ్డుకున్నందుకు ఆయనను అరెస్ట్ చేశారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పోలింగ్ బూత్ ల వద్ద దౌర్జన్యాలను తీవ్రంగా ప్రతిఘటించారు. ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి దౌర్జన్యకాండ ను మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నిలువరించారు. ఉత్తరాంధ్ర లోనూ పలు చోట్ల

2లో




# బిసి మహిళను బరిలోకి దింపిన టిడిపి

- ఎమ్మెల్సీ ఎన్నికకు పంచుమర్తి అనూరాధ నామినేషన్
- క్లిష్ట పరిస్థితుల్లోనూ చంద్రబాబు వెన్నంటే..
- 5ఏళ్లపాటు విజయవాడ మేయర్ గా సేవలు
- అధికార ప్రతినిధిగా పార్టీ గొంతుక వినిపిస్తున్న అనూరాధ



శాసనమండలి ఎమ్మెల్యే కోటా ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా బరిలోకి దిగింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిసి నాయకురాలు పంచుమర్తి అనూరాధ ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బరిలోకి దింపారు. ఆ స్థానిక సోమవారం అనూరాధ నామినేషన్ దాఖలు చేశారు. శాసనమండలి ఎమ్మెల్యే కోటాకు సంబంధించి ఖాళీ కానున్న 7 స్థానాలకు ఈనెల 23వ తేదీన ఎన్నిక జరగనున్నది. సంఖ్యాబలం దృష్ట్యా ఆ ఎన్నిక ఏకగ్రీవం కానున్నట్టు అధికార పార్టీ భావిస్తున్న తరుణంలో టిడిపి పోటీకి అభ్యర్థిని బరిలోకి దిగడం సంచలనం కలిగించింది. ఆ స్థానానికి బిసి వర్గానికి చెందిన బిసి మహిళను బరిలోకి దింపిన టిడిపి పంచుమర్తి అనూరాధను పోటీకి నిలపటం వ్యూహాత్మకంగా భావించవచ్చు. పార్టీ పట్ల

2లో

చైతన్యరథం










# ప్రజాస్వామ్యం అపహాస్యం

## పట్టభద్రుల ఎన్నికలపై సిఈసికి చంద్రబాబు లేఖ

శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వున్నాయి. ఇందుకు బాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ తూర్పు, పశ్చిమ పట్టభద్రుల నియోజకవర్గాలలో చోటుచేసుకున్న అక్రమాలు, దౌర్జన్యకాండపై పలు ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు రాసిన లేఖలో అంశాలు ఈక్రింది విధంగా వున్నాయి.

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వైఎస్సార్సీపీ తీవ్రంగా ఉల్లంఘించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది.
- రాష్ట్ర మంత్రి శ్రీమతి ఉషా శ్రీచరణ్‌ని డబ్బుల పంపిణీపై క్యాడర్ కు, అధికారులకు సూచనలు ఇస్తున్న వీడియో బయట పడింది. ఓటుకు రూ.1000 పంచాలని స్వయంగా మంత్రి చెప్పారు.
- ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కి ఎంపీ మిథున్ రెడ్డి కడప క్రాస్ నుండి తంబళ్లపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు.
- 48 గంటల ముందే ప్రచారం నిలిపివేయాల్సి ఉన్నా...ఆ నిబంధనలు ఎంపి ఉల్లంఘించారు.
- విశాఖపట్నం తూర్పు నియోజకవర్గంలోని వార్డు నెం. 16, బూత్ నంబర్: 232లో వైఎస్ఆర్‌సిపి అనుచరుడు ఈశ్వరరావు డబ్బు పంపిణీ చేస్తూ పట్టుబడ్డాడు.
- తిరుపతి పట్టణంలో 9వ తరగతి విద్యార్హత కలిగిన విజయ అనే మహిళ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అక్రమ ఓటు వేసింది
- ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వైఎస్సార్సీపీ అనుచరులు రమణ మహర్షి స్కూల్ వద్ద డబ్బులు పంచుతూ కెమెరాకు చిక్కారు
- తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, అతని కుమారుడు అభినయ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ పోలింగ్ బూత్‌లలోకి అక్రమంగా ప్రవేశించారు.
- పోలింగ్ బూత్ నెం. 233, 233ఎ లలోకి అక్రమగా ప్రవేశించడమే కాకుండా టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని పోలీసులపై ఒత్తిడి తెచ్చారు.
- బోగస్ ఓట్లపై ప్రశ్నించిన టీడీపీ నేత దేవనారాయణరెడ్డిని అక్రమంగా పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు.
- ఒంగోలు పట్టణంలో టీడీపీ టెంట్ వేయడానికి అంగీకరించని పోలీసులు వైసీపీ నాయకులకు మాత్రం అనుమతి ఇచ్చారు.
- విశాఖలోని 53వ వార్డు వైఎస్సార్సీపీ కార్పొరేటర్ బర్కత్ అలీ ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తూ వీడియోలో పట్టుబడ్డారు.
- బోగస్ ఓటర్లపై అభ్యంతరం వ్యక్తం చేసినందుకు తిరుపతి పట్టణంలో టీడీపీ నేతలు నర్సింహ యాదవ్, ఇతర నేతలను అరెస్టు చేశారు.
- వైసీపీ బోగస్ ఓట్లకు సహకరించేందుకే పోలీసులు ఈ అరెస్టులు చేస్తున్నారు.
- తిరుపతి పట్టణంలో వైసీపీ బోగస్ ఓట్లను ప్రశ్నించిన టీడీపీ నాయకుడు, పోలింగ్ ఏజెంట్ పులిగోరు మురళి ని అక్రమంగా అరెస్టుచేశారు.
- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఈ ఘటనలకు సంబంధించి ఆధారాలు లేఖతో పాటు పంపుతున్నాను.

ఇట్లు

**చంద్రబాబు నాయుడు**

## బిసి మహిళను బరిలోకి దింపిన టిడిపి

(మొదటిపేజి తరువాయి)

నిబద్ధత కలిగిన, వివాదరహితురాలైన బిసి వర్గానికి చెందిన అనూరాధ ను నిలపటం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**నిబద్ధతకు మారుపేరు**

తెలుగుదేశం పార్టీలో నిబద్ధత గల నాయకురాలిగా అనూరాధ కు మంచి పేరుంది. ఎన్నో క్లిష్ట సందర్భాలలో అనూరాధ, పార్టీ అధినేత చంద్రబాబు ను వెన్నంటే వుండి, పోరాటపటిమ ప్రదర్శించారు. వివిధ మాధ్యమాలలో, చర్చా వేదికల్లోనూ పార్టీ తరపున బలంగా గళం వినిపిస్తుంటారు. రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన చేనేత సామాజిక వర్గానికి చెందిన అనూరాధ తెలుగుదేశం పార్టీయే సర్వస్వంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రాణాంతకమైన క్యాన్సర్ ను సైతం జయించిన ధీరవనిత. 2009 ఎన్నికలలో హైదరాబాద్ నగరపాలక సంస్థ ఎన్నికలలో పార్టీ తరపున అన్నీ తానే అయి నడిపించి చంద్రబాబు ప్రశంసలు పొందారు. ముస్సోరి లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ లో ఐ ఎ ఎస్ శిక్షణలో వున్న వారికి ఉపన్యాసం ఇచ్చేందుకు అనూరాధను ఎంపిక చేశారంటే ఆమె ప్రతిభ ఏపాటిదో అవగతం అవుతున్నది. 2000 నుంచి 2005 వరకు విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ గా సేవలందించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా అనూరాధ కొనసాగుతున్నారు.



## ప్రహసనంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటిపేజి తరువాయి)

రాష్ట్రాలనుంచి ప్రజలను తరలించి దొంగ ఓట్లు వేయిస్తున్నా యంత్రాంగం మౌనంగా ఉండడం పై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తూర్పు పట్టభద్రుల నియోజకవర్గంలో ఏకంగా అభ్యర్థినే వైసిపి గూండాలు అడ్డకోవడాన్ని చంద్రబాబు ఖండించారు. తిరుపతిలో దాడులు, అక్రమాలపై ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా సరిగా స్పందించ లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టభద్రులు ఓటువేయాల్సిన ఎన్నికల్లో అనర్హులతో, నిరక్షరాస్యులతో బోగస్ ఓట్లు వేయించినా అధికారులు కనీస బాధ్యతగా వ్యవహరించకపోవడం సరికాదన్నారు. అధికార పార్టీ ఓటమి భయంతోనే ఈ స్థాయి అక్రమాలకు దిగిందని చంద్రబాబు ఆరోపించారు. గతం లో ఎన్నడూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ స్థాయి అక్రమాలు చూడలేదని చంద్రబాబు అన్నారు. వార్ రూం మీటింగ్ లో పార్టీ సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్ బాబు,బోండా ఉమా, వర్ల రామయ్య తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## 'అధికార' బరితెగింపు

(మొదటిపేజి తరువాయి)

ఉద్రిక్తత చోటుచేసుకున్నది. పలు చోట్ల అధికార పార్టీ దౌర్జన్యాలను ప్రశ్నించిన టిడిపి శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేసి ' అధికార ' భక్తిని ప్రదర్శించారు. కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులు కానివారు, పోలింగ్ స్లిప్ లో పర్చు, కనీసం క్రమసంఖ్యను సైతం చెప్పలేని వారిని పోలింగ్ బూత్ ల వద్ద గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారంతా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని టిడిపి నాయకులు ఆరోపించారు. ఈ ఎన్నికల సరళిని గమనిస్తే అధికార పార్టీ, ప్రజా తీర్పుతో సంబంధం లేకుండా కేవలం దొంగ ఓట్లు, విచ్చలవిడిగా డబ్బు, నగదు పంపిణీ, అధికార దుర్వినియోగం, దౌర్జన్యకాండ వంటి వాటితో మాత్రమే కనీస పరువు నిలుపుకునేందుకు ఆరాటపడుతున్న విషయం స్పష్టం అవుతోంది. తెలుగుదేశంతో పాటు వైసీపీయేతర పక్షాలు అక్రమాలను అడ్డుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించి, ఏ స్థాయిలో నైనా తెగువ ప్రదర్శించగలమని సంకేతాలు పంపాయి.

## యువగళం

## పాదయాత్ర షెడ్యూల్

**42వ రోజు షెడ్యూల్ (14-3-2023)**

**తంబళ్లపల్లి నియోజకవర్గం**

**ఉదయం**

8.00: కంటేవారిపల్లి (కురబలకోట మండలం) నుండి పాదయాత్ర ప్రారంభం.

8.30: కండ్లమడుగు క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.

9.20: హార్స్ లీ హిల్స్ క్రాస్ వద్ద పెద్దమాండ్యం మండల ప్రజలతో భేటీ.

11.00: మద్దయ్యప్పగారిపల్లి న్యూ మల్బరీ నర్సరీ వద్ద బిసి సామాజికవర్గీయులతో సమావేశం.

12.00: న్యూ మల్బరీ నర్సరీ వద్ద భోజన విరామం.

1.00: భోజన విరామ స్థలంలో మహిళలతో ముఖాముఖి.

2.30: మొగసాలమర్రిలో స్థానికులతో మాటామంతీ.

2.50: కుమ్మరపల్లిలో డెయిరీ రైతులతో సమావేశం.

సాయంత్రం

4.00: నాయనిబావి వద్ద స్థానికులతో భేటీ.

4.40: నాయనిబావి పంచాయితీ గుట్టపాలెం విడిది కేంద్రంలో బస.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పట్టభద్రులకు, నిరుద్యోగులకు ప్రభుత్వం ఏమి చేయలేదు. టీడీపి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ భృతిని కూడా తీసివేసింది.జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసం చేశాడు.

- కిమిడి కళా వెంకట్రావు, మాజీ మంత్రి



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదు : గిడ్డి ఈశ్వరి



అవినీతి పాలనతో విసిగిపోయిన ఓటర్లు ఈసారి అధికార పార్టీగా గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నారని పాడేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సుండ్రు పుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎన్నికల (పోలింగ్) కేంద్రంలో సచివాలయం ఉద్యోగి నానిపాత్రుడు వైసిపికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలిలో తెలుగుదేశం విజయ డంకా మోగిస్తోందన్నారు. ఓటమి భయంతోనే సచివాలయ ఉద్యోగస్తులతో ప్రచారం చేయిస్తూ భయభ్రాంతుల గురి చేస్తూ ఓటర్లను ఓట్లు వేయిస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటమి భయంతోనే ఉద్యోగస్తుల ఓట్లను గల్లంతు చేశారని అన్నారు. ఉద్యోగస్తుల ఓట్లు తీసేయడమనేది చాలా సిగ్గుచేటని దీనిపై ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇంత నీచమైన నికృష్టమైన ఈ వైసీపీ ప్రభుత్వానికి ఈ ఎన్నికలతో తగిన గుణపాఠం తప్పదన్నారు. ఏది ఏమైనా ఈ ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలిలో తెలుగుదేశం పలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయకేతం ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సుండ్రు పుట్టులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎలాగైనా గెలవాలనే ఇలా చేస్తున్నారు : అచ్చెన్నాయుడు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ సర్కార్ అవలంబిస్తున్న తీరును ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కడపలో పార్టీనేతలు, క్లస్టర్ల బాధ్యులతో సమావేశం నిర్వహించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ సొంత నియోజకవర్గం నుండి బీటెక్ రవి ఎమ్మెల్సీగా విజయం సాధించారని అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులివెందులకు చెందిన రాంగోపాల్‌ను నిలబెట్టామన్నారు. రాంగోపాల్ విజయం మార్పుకు నాంది పలుకుతుందని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఉద్యోగ సంఘాలతో సమావేశం పెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

## మన్యం జిల్లాలో 73.54 శాతం పోలింగ్ పూర్తి

పార్వతీపురం మన్యం జిల్లాలో పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత విస్తృతంగా పర్యవేక్షణ చేశారు. జిల్లా కలెక్టర్ సోమ వారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. మొదటి రెండు గంటల సమయం - ఉదయం 10 గంటల నాటికి 9. 94 శాతం, 12 గంటల నాటికి 23. 67 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట నాటికి 34. 85 శాతం, 2 గంటల నాటికి 43. 85 శాతం, 3 గంటల నాటికి 53. 21 శాతం పోలింగ్ జరిగింది. చివరిగా 73. 54 శాతం పోలింగ్ జరిగింది. 12, 516 మంది పురుష ఓటర్లు, 6, 002 మంది మహిళా ఓటర్లు వెరసి 18, 520 మంది ఓటర్లకుగాను 13, 619 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 9, 002 మంది పురుషులు, 4, 617 మంది మహిళలు ఉన్నారు. మధ్యాహ్నం 3 గంటల తరువాత ఓటర్లు ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొన్న నాయకులు



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా డుంబ్రిగూడ హుకుంపేట పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల స్లిపులను పంపిణీ చేస్తున్న టిడిపి ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర . అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు డుంబ్రిగుడ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు మాజి ఎంపీపీ కొర్ర దనేరావు అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కామిడీ సుబ్బారావు అరకు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మండియా గురు స్వామి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లోరి ప్రసాద్ యూత్ అధ్యక్షుడు సురేష్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పవన్ కుమార్ హుకుంపేట మండల అధ్యక్షుడు తులసి రావు అరకు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి బాకూరు వెంకటరమణ రాజు మూకరాజు సర్పంచ్ తామర్ల సత్యనారాయణ సర్పంచ్ పాడి బాలన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి నేత జయకృష్ణ



వీరఘట్టం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో పాలకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ నిమ్మక జయక్రిష్ణ పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస లైన్ లో వెళ్లి హక్కును వినియోగించుకున్నారు. వీరఘట్టం మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రానికి ఉదయానికి టిడిపి నాయకులు నిమ్మక జయకృష్ణ పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు.

## అమరావతి రైతుల తొలి పాదయాత్ర గురించి పుస్తకం అభినందనీయం : కన్నా



అమరావతి రైతుల తొలి పాదయాత్ర గురించి పుస్తకం రాయటం అభినందనీయమని మాజీ మంత్రి, టిడిపి నాయకులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం పాలక మండలి మాజీ సభ్యులు పోపూరి శివరామ కృష్ణ కన్నాని మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సత్కరించారు. తొలి పాదయాత్ర గురించి తాను రచించిన అడుగడుగు ఆశయసాధనకె పుస్తకాన్ని ఆయనకు అందచేశారు .



అనకాపల్లి జిల్లా పాయక రావుపేట మండలం ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటర్ స్లిప్పులు చెక్ చేస్తూ వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉన్న మన పాయకరావుపేట టిడిపి నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, వంగల పూడి అనిత కార్యకర్తలుతో ఎలక్షనులొ పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



చంద్రబాబు, లోకేష్ నన్ను టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలిపినందుకు ధన్యవాదాలు. బడుగు బలహీన వర్గాలకు చెందిన నాకు సీటు ఇచ్చారు గనుక అందరూ సహకరించాలని కోరుతున్నా

- పంచుమర్తి అనురాధ

# తెలుగు జాతికి గర్వకారణం: చంద్రబాబు

సినిమాలోని నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డ్ రావడం తెలుగువారందరూ గర్వించాల్సిన విషయం. 90 సంవత్సరాల తెలుగుసినీచరిత్రలో నేడు నిజంగా సుదినమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చిత్రబృందానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రతిభారతీయుడు గర్వించాల్సిన సంతోషకరఘటన. చరిత్ర ఉన్నంతవరకు సినిమాలోని 'నాటునాటు' పాటకు అవార్డ్ విషయం శాశ్వతంగా నిలిచిపోతుంది. 'నాటునాటు' పాటకు ఉత్తమసంగీతం అందించిన ఎమ్.ఎమ్.కీరవాణి, గీతరచయిత చంద్రబోస్ ఇద్దరూ అవార్డ్ తీసుకోవడం సంతోషించాల్సిన విషయం. ఇటువంటి చరిత్ర సృష్టించిన దర్శకుడు రాజమౌళిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. తెలుగుసినీచరిత్రలో గొప్పఅధ్యాయం సృష్టించడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. రాజమౌళి దర్శకత్వం, కీరవాణి సంగీతం, చంద్రబోస్ గీతరచన, రాహుల్, కాలభైరవ గానం, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ల డ్యాన్స్, ప్రేమ్ రక్షిత్ నృత్యరీతులు.. ఇలా ఎవరికి వారే వారివారి స్థాయిలో చరిత్రసృష్టిలో భాగస్వాములయ్యారు.

ప్రపంచం మొత్తం భారతీయతను గౌరవించే సమయం వచ్చింది. ప్రపంచంలో ఎక్కడాచూసినా భారతీయులు అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారు. తెలుగువారు టార్చ్ బేరర్ గా నిలుస్తున్నారు. ప్రతి తెలుగువాడు గర్వించేలా, తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాం.



## తెలుగోడి సత్తా చాటిన ఆర్ఆర్ఆర్ : నందమూరి రామకృష్ణ



ప్రపంచ ఆస్కార్ వేదికపై "ఆర్ఆర్ఆర్" చలనచిత్రం ద్వారా మన భారత చలన చిత్ర పరిశ్రమను యావత్ ప్రపంచ పట్టానిపై రెపరెపలాడుతూ పెట్టింది "ఆర్ఆర్ఆర్" సినిమా ముఖ్యముగా మన తెలుగు సినీ కీర్తి పతాకం ప్రపంచ శిఖరాలపై నిలబెట్టి తెలుగోడి ప్రతిభకు ఆస్కార్ పట్టం కట్టింది. "ఆర్ఆర్ఆర్". సినీ నిర్మాత దానయ్యకి, సినీ దర్శకేంద్రులు రాజమౌళికి, సంగీత దర్శకులు: ఎమ్.ఎమ్. కీరవాణికి, పాట రచయిత చంద్రబోస్ కి, పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు, మరి సంగీతంతో పాటు "నాటు నాటు" పాటకు మతి మరిపించేలా నాట్యం చేసిన మన. రాంచరణ్, తారకు, వీరిద్దరిచేత డ్యాన్స్ చేయించిన ప్రేమ్ రక్షిత్ లకు యావత్ "ఆర్ఆర్ఆర్" చలన చిత్ర బృందానికి పేరు పేరున అందరిని అభినందిస్తూ .ఆర్ఆర్ఆర్ అవార్డు రాబట్టడానికి సహకరించిన ప్రతిఒక్కరికి మనస్ఫూర్తిగా నమస్కరిస్తూ ఇది మన తెలుగోడి సత్తా, తొలిమెట్టుగా ఆస్వాదించి మరెన్నో గొప్ప సినిమాలు విజయవంతముగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని నందమూరి రామకృష్ణ అన్నారు.

## ఆస్కార్ పొందిన ఆర్ఆర్ఆర్ బృందానికి శుభాకాంక్షలు : కింజరాపు అచ్చెన్నాయుడు



ఆస్కార్ అవార్డు పొందిన ఆర్.ఆర్.ఆర్ చిత్ర బృందానికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. నాటు నాటు పాటతో తెలుగు సినిమా సత్తాను, భారతీయ సంగీత ఘనతను ప్రపంచానికి తెలియజేశారు. ఇప్పటికే ప్రపంచం మొత్తాన్ని ఉర్రూతలూగించిన నాటు నాటు పాటకు ఆస్కార్ రావడం సంతోషంగా ఉంది. దేశ ప్రజలందరూ ప్రపంచ యువనికపై కాలర్ ఎగరేసుకుని తిరిగేలా మరోసారి చేసిన సినిమా బృందానికి ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని, తెలుగు సినిమా సత్తాను మరింతగా చాటాలని ఆశిస్తున్నాను.

## ఏపీలో జగన్ పని అయిపోయింది.. అందుకే దొంగ ఓట్లు: నిమ్మల



ఏపీలో జగన్ పని అయిపోయిందని.. దానికి నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికలేనని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఓటమి భయంతోనే దొంగ ఓట్లు వేయిస్తున్నారని విమర్శించారు. నాలుగేళ్లలో సంక్షేమం, అభివృద్ధి చేసి ఉంటే ఓట్లను ఎందుకు కొనుక్కోవాల్సి వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ గోదావరిలో వైసీపీకి మెజార్టీ ఓటర్లు ఉన్నా ఓటమి భయంతో పెద్ద ఎత్తున డబ్బు తాయిలాలు పంపిణీ చేస్తున్నారన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఆర్థిక సంఘం నిధుల్ని మళ్లించి పంచాయితీలను నిర్వీర్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## చిత్తూరులో ఏం అభివృద్ధి చేశారు: శ్రీరామ్



పెద్దిరెడ్డి కుటుంబం చిత్తూరులో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు అన్నారు. సవాల్ విసరడం తోకముడిచి పిల్లిలా పారిపోవడం వైసీపీ నేతలకు అలవాటే అన్నారు. పిరికి తనానికి పర్యాయపదం పెద్దిరెడ్డి కుటుంబం అన్నారు. నాలుగేళ్లలో నాలుగు తరాలకు సరిపడా దోచుకోవడం తప్ప చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని మండిపడ్డారు. చెప్పుకోవడానికి చేసిందేమీ లేకనే మిథున్ రెడ్డి లోకేశ్ తో చర్చకు రాకుండా పారిపోయారన్నారు.

## లోకేశ్ అంటే ఏంటో చూపిస్తాం: ఎస్ఎస్ రాజు



నారా లోకేశ్ అంటే ఏంటో చూపిస్తామని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు వైసిపి నేతలకు సవాల్ విసిరారు. ఎన్నికల కోడ్‌ను గౌరవించి మా యువ నాయకుడు నారా లోకేష్ అక్కడి నుండి వెళ్ళారన్నారు. మరల తంబాలపల్లికి వస్తారు, మిథున్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే ఢిల్లీకి పారిపోకుండా తంబాలపల్లిలో ఉండాలన్నారు. పార్లమెంట్ సమావేశాలు వంక చెప్పి ఢిల్లీ పారిపోయింది ఎవరో ప్రజలకు బాగా తెలుసన్నారు. నిజంగా నువ్వు పాపాల పెద్దిరెడ్డి కొడుకు పాపాల మిథున్ రెడ్డివి అయితే తంబాలపల్లి లో మరొక 24 గంటలు వెయిట్ చెయ్ నారా లోకేష్ అంటే ఏంటో చూపిస్తామని సవాల్ విసిరారు.

## టీడీపీ అభ్యర్థి విజయాన్ని ఎవరూ ఆపలేరు



తెలుగుదేశం పార్టీ బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలుపు ఎవరు ఆపలేరు అని ఎమ్మెల్సీ బిటి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంత్రాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల వార్ రూమ్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలించి మాట్లాడుతూ ఖచ్చితంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలుస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ చార్జ్ లు, యల్లారెడ్డి, చావిడి వెంకటేష్, చిలకలడోణ హనుమంతు, బండ్లాల నరసింహులు, మాలపల్లి లక్ష్మన్న, చంద్ర, లక్ష్మారి రామయ్య వీరేష్, వీరన్న గౌడ్, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు, సూగురు సుజ్ఞాన్నం, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, లక్ష్మారి చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



చిత్తూరు జిల్లా అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత ఎంపీ మిథున్‌రెడ్డికి లేదు. టీడీపీ హయాంలో చిత్తూరు జిల్లాకు వచ్చిన ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా ?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు

## పోలింగ్‌కు ముందు సమావేశమైన టిడిపి ఏజెంట్లు



కనగానపల్లిలో పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ, యువనేత పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తరపున ఏజెంట్ బాధ్యతలను టిడిపి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి నెట్టెం వెంకటేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ వేపకుంట సుధాకర్, మండల కన్వీనర్ యాతం పోతులయ్య,రాష్ట్ర బీసీ సెల్ నరసింహ యాదవ్, పార్లమెంట్ బీసీ సెల్ పుజారి నాగ భూషణ.నియోజకవర్గ బీసీ సెల్ రాజాకృష్ణ యాదవ్, కనగాన పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కసుమూర్తి వెంకటేష్, ఎంపీటీసీ బిల్లే భాస్కర్, తెలుగు యువత బట్టా సురేష్ చౌదరి.క్లస్టర్ ఇంచార్జ్ బిల్లే దామోదర్, టిఎన్.టి.యు.సి ములుగూరు సంజీవ్, పరిటాల రవీంద్ర,బట్టా తిరుపాల్, బొమ్మయ్యగారి రాజ్ కుమార్, దామోదర్ రెడ్డి,మామిళ్ళపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న టిడిపి ఏజెంట్లు



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ, యువనాయకులు పరిటాల శ్రీరామ్‌బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తరపున అనంతపురం నగరంలోని కె.ఎస్.ఆర్ ప్రభుత్వ కళాశాల నందు రూరల్ మండలం మాజీ కన్వీనర్ చల్లాబిజయకృష్ణతో ఎన్నిక ఏజెంట్ బాధ్యతలను నిర్వహించారు. రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు మిడుతూరు హరీష్ రెడ్డి,బుల్లెట్ రఫీ,కురుగుంట సునీల్,హరికృష్ణ, నరసనాయనికుంట అనిల్.



రాయదుర్గం నియోజకవర్గం రాయదుర్గంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 188,189,190.. బూత్ నంబర్ సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్ లో కూర్చున్న రాయదుర్గం బడుగు బలహీన వర్గాల ప్రజల నాయకుడు మాజీ మంత్రివర్యులు కాలవ శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు.

## ఏజెంట్‌పై వైసిపి మూకల దాడి



ఎం.ఆర్‌పల్లి నందు మహిళా యూనివర్సిటీ నందు ఉన్న ఏజెంట్ గా ఉండి దొంగ ఓట్లు అడ్డు కున్నందుకు ఆనంద్ గౌడ్‌ని వైసీపీ వాళ్ళ కిరాతకంగా కొట్టడం జరిగింది. రుయా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సుగుణమ్మ, టిడిపి నాయకులు.

## నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావటం అభినందనీయం: బి. కె. పార్థసారథి



ఆర్ ఆర్ ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు అంతర్జాతీయ ఆస్కార్ అవార్డు రావడం పట్ల సోమవారం టీడీపీ జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ తెలుగువారి ఘన కీర్తిని నలుదిశల చాటి చెప్పిన వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని ఆయన ముఖ్య మంత్రిగా తెలుగు భాషకు తెలుగు వారికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారన్నారు తెలుగువారి గొప్పత నానికి విలువలు పెంచారని ఇది ఒకప్పటి చరిత్ర అని తెలిపారు. ఆర్ ఆర్ ఆర్ సినిమా ద్వారా మరో సారి తెలుగు వారి గొప్పదనం ఉట్టి బడిందన్నారు.నాటు నాటు పాటకు అద్భుత ప్రతిభ కనబరిచారని, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ డాన్స్ అద్భుతం అని, పోటా పోటీగా ఒకరిని మించి ఒకరు డాన్స్ ఇరగదీశారన్నారు. మనమే కాదు వారి డాన్స్ కు ప్రపంచం లోనే డ్యాన్స్ ప్రియులు మంత్ర ముగ్ధులయ్యారని, వారి శ్రమకు ఆస్కార్ అవార్డు వరించిందని తెలిపారు. విశ్వ వేదికపై అవార్డు అందుకున్న తరుణం శుభదినం అని, ప్రపం చంలోనే తెలుగు వారందరూ గర్వించదగ్గ పరిణామం అని ఇంతటి ఘనత సాధించిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి

పులివెందుల పట్టణంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని తెలుగుదేశం పార్టీ . పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని గర్ల్స్ జూనియర్ కాలేజ్, సత్రం స్కూల్, జూనియర్ కాలేజ్ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ నేతలతో పోలింగ్ సరళిని గురించి ఆరా తీశారు.




పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్‌లో బూత్ నెం. 296 ఏ లో ఓటు హక్కు వినియోగించుకున్న నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరితా రెడ్డి.



అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లిలో 121-సి పోలింగ్ బూత్ దగ్గర స్లిప్పులు అందజేస్తున్న టిడిపి నాయకులు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



అధికార ప్రభుత్వానికి పేదవారికి అన్నం పెట్టాలని ఆలోచన లేకపోవడం చాలా దారుణం. అన్నాక్యాంటీన్లను కూల్చినంత మాత్రాన అన్నదానం వేయడం ఆగేదిలేదు. పట్టేడన్నం పెట్టలేని ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం.

– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

## రాష్ట్రంలో విధ్వంసక పాలన కొనసాగుతుంది: డాక్టర్ చదలవాడ అరవిందబాబు



రాష్ట్రంలో జగన్ రెడ్డి నేతృత్వంలోని విధ్వంసకర పాలన సాగుతోందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక 31వ వార్డు మహాలక్ష్మి నగర్ నందు "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.ఈ సంధర్బంగా డా.చదలవాడ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను అవస్థ పెట్టి రాష్ట్ర అభివృద్ధిని పాతాళంలోకి తొక్కిందని దుయ్యబట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కమీషన్ల కక్కుర్తి తో కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమి వేసి యువకులను నిరుద్యోగులుగా మార్చివేశారన్నారు.జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా జగన్ యువతను నయవంచన చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయమూర్తులకు,ఎన్నికల కమిషనర్లకు కులాలను ఆపాదించి రాజ్యాంగబద్ధ వ్యవస్థల పై,రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల పై దూషణకు పాల్పడి రాష్ట్రం పరువు తీసారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మడకా ప్రసాద్,చింకా రవి,పూజల చౌడయ్య,గఫార్,బాజీ,ముప్పాళ్ల బుజ్జి,బొల్లా బాబు,కళ్యాణం రాంబాబు,పుట్టా సుబ్బారావు,దండే శంకర్,ఉమా శంకర్,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## సవాల్‌కు మేం సై..చర్చకు మీరు సిద్ధమా ?

### పెద్దిరెడ్డి వ్యాఖ్యల పై స్పందించిన మాజీ మంత్రి అమర్



జిల్లాలో జరిగిన అభివృద్ధిపై తాము ఎప్పుడైనా చర్చకు సిద్ధమంటూ మాజీ మంత్రి అమరనాథ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కు సవాల్ విసిరారు. వైకాపా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. యువనేత నారా లోకేష్ మరియు తనపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నారా లోకేష్ చేసిన తప్పుడు సమాచారం ఇచ్చి తానే మాట్లాడిస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలోకి వచ్చిన వైసిపి నాయకులు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఎంపి కేశినేని నాని ముఖ్య అతిథిగా జరిగిన సమావేశంలో 51వ డివిజన్ కు చెందిన పలువురు వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని నాని మాట్లాడుతూ సిఎం జగన్ కు ఒక గమ్యం, లక్ష్యం లేదని - వ్యక్తిగత అజెండా తోనే పాలిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు దోపిడీకి పాల్పడటమే పనని - వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో దోపిడీ చేస్తోందని విమర్శించారు. ఏపీలో అరాచక పాలన కొనసాగుతోందని అన్నారు. పశ్చిమ నియోజక వర్గంలో రోడ్లు వేయలేని పరిస్థితి ఉందని విశాఖ సమ్మిట్ కి వచ్చిన వారందరూ పెట్టుబడులు పెడతారన్న గ్యారంటీ లేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జనాబ్ జలీల్ ఖాన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం లో విడుదల చేసిన నిధులతో నిర్మించిన రోడ్లు, హజ్ హౌసును వారేదో నిర్మించినట్టు శిలాఫలకాలు ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. బేగ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని ఏ ఒక్క ఇంటికి కూడా సంక్షేమ పథకాలు అందలేదని కేశినేని నాని నిధులతో డివిజన్లో డ్రైనేజ్ మరియు రోడ్ల నిర్మాణ అభివృద్ధి జరుగుతుందని అది చూసి వైకాపా కార్యకర్తలు టిడిపిలో సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని కేశినేని శ్రీనివాస్ ఒక్క పశ్చిమ నియోజకవర్గంకే పరిమితం కాకుండా జిల్లాలో అనేక నియోజకవర్గం ఆయన అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తిరిగి మరల మూడవ సారి కేశినేని శ్రీనివాస్ (నాని) గారిని ఎంపీగా చూడాలని అదే తమ ఉద్దేశమని అందుకు అనుగుణంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాల్సి ందిగా కోరారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో 51 వ డివిజన్ నుండి చిల్లా సుగుణ రెడ్డి( శ్రీ చలమరాజు వెంకట శేషయ్య సత్రం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ) చిల్లా వెంకట్ రెడ్డి,(51 డివిజన్ సెక్రటరీ ) పోలవరపు ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.

## సునీతకు న్యాయం జరగాలి: షేక్ అబ్దుల్ గని

గతంలో నారాసుర రక్త చరిత్ర అని సాక్షి మీడియా, సాక్షి పేపర్లో అప్పట్లో కోడైకూసి ఇప్పుడు అదే సాక్షి పేపర్ , సాక్షి మీడియాలో వివేకానంద రెడ్డిది ఆస్తి కోసం జరిగిన హత్యా అని రాయడం, ఎవరి ఆస్తి ఎవరు కాజేస్తున్నారో తెలియడం లేదా అని గుంటూరు పార్లమెంటు తెలుగుదేశం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని అన్నారు. సాక్ష్యం లేని సాక్షి పత్రిక కథనాలు చూస్తే ఒకపక్క వివేకానంద రెడ్డి కూతురు మీద ప్రయత్నం హత్యానెపం నెట్టే ప్రయత్నం జరుగుతుంది. ఒకపక్క వివేకానంద రెడ్డి కూతురు మా కుటుంబానికి న్యాయం జరగాలని అలుపెరుగని పోరాటం చేస్తూ మరొక పక్క జగన్మోహన్ రెడ్డి చెల్లి మరియు తల్లి రాష్ట్రం వదిలి వేరే రాష్ట్రంలో పార్టీ పెట్టుకుని అక్కడ పోరాటం చేస్తూన్నారు. వైసీపీ ఎంపీ అయిన అవినాష్ రెడ్డి ఇన్ని రోజుల నుంచి లేని కథ ఇప్పుడు సరికొత్త కథ వినిపిస్తున్నారు. ఈ కథలో వైయస్ వివేకానంద రెడ్డికి 2006 నుంచి ఒక యువతితో సంబంధం ఉంది అని ఆ యువతి ముస్లిం యువతి అని ఆమె 2011లో పెళ్లి చేసుకున్నారు దానికి ఇస్లాం మత సాంప్రదాయాల ప్రకారం వివేకానంద రెడ్డి ముస్లిం మతం పుచ్చుకొని తన పేరుషేక్ మహమ్మద్ అక్బర్ అని మార్చుకున్నారు అని ఆ తర్వాత ఆమెను పెళ్లి చేసుకున్న తర్వాత షేక్ షేహంషా అనే అబ్బాయి పుట్టాడని ఆ అబ్బాయిని వివేకానంద రెడ్డి వారసుడిగా ప్రకటించాలని వివేకానంద రెడ్డికి ఆలోచన వచ్చిందని, వీలునామ కూడా రాశారని అది ఇష్టం లేక సునీతమ్మ కుటుంబం హత్య చేయించారని చెప్పటం చాలా దారుణం. ఆ రకంగా కథ అల్లి వివేకానంద రెడ్డి అల్లుడు రాజశేఖర్ రెడ్డి పై ఒక పథకం ప్రకారం ఆయనపై రుద్దే ప్రయత్నం జరుగుతుందని ఇట్టాగే అర్థమవుతుంది. ఇప్పటి వరకు ఆ ముస్లిం యువతి ఇప్పుడు ఎక్కడ తన ప్రస్తావన కూడా రాలేదు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా డోన్ పట్టణంలో 5.40గంటల సమయం అయినప్పటికీ పోలింగ్ జరుగుతుండడంతో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, తెలుగుదేశంపార్టీ నాయకులు బూతుల దగ్గర పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



కళ్యాణదుర్గంలో మంత్రి ఉషశ్రీ చరణ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కోసం డబ్బులు పంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలి.

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

## తాడిపత్రి పోలింగ్ బూత్ 46లో వైసిపి అక్రమాలు



తాడిపత్రి జూనియర్ కళాశాలలోని పోలింగ్ బూత్ నంబర్ 146 లో ఓటర్ జాబితాను వైసీపీ ఏజెంట్లు ఎత్తుకెళ్లారు. వైసిపి తాడిపత్రి ఎంపిపి రామేశ్వరరెడ్డి, వైసిపి స్టూడెంట్ యూనియన్ నాయకుడు కేశవరెడ్డి ఓటర్ల జాబితాను తీసుకొనివెళ్లడం జరిగింది. ఓటింగ్ శాతం పెరుగుతుందని వైసిపి నాయకులు ఎన్నికలను నిలిపివేసేందుకు ప్రయత్నం చేశారు. భోజనం చేసి వస్తానంటూ ఓటర్ లిస్టును వెంట తీసుకెళ్లిన వైసీపీ ఏజెంట్. ఓటర్ లిస్టు లేకపోతే ఎలా అంటూ టిడిపి, బిజెపి అభ్యర్థి తరపు ఏజెంట్లు అభ్యంతరం తెలిపారు. పోలింగ్ అధికారులతో ఏజెంట్లు వాగ్వాదానికి దిగడంతో పోలింగ్ గంట పాటు నిలిచిపోయింది. గంట సేపటి తర్వాత ఓటర్ లిస్టును పోలింగ్ కేంద్రానికి సిఐ ఆనందరావు తీసుకువచ్చారు. పోలింగ్ కేంద్రం లోకి వచ్చి సిబ్బందికి ఓటర్ జాబితాను అందజేసిన సీఐ ఆనంద్ రావు. గంటపాటు ఓటర్ లిస్ట్ లేకపోవడంపై ప్రశ్నించిన మీడియాను కవరేజ్ చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు.

## ఆత్మకూరు పోలింగ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

ఆత్మకూరు పోలింగ్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ కేంద్రాల్లో యదేశ్చగా వైసిపి నాయకులు సంచరిస్తుండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద కు టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోని వైసిపి నాయకులను మాజీ ఎమ్మెల్యే బుడ్డా బయటకు పంపించివేశారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం పోలీసులు కట్టడి చేశారు.





పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి,గోరంట్ల, పరిగి, పోలింగ్ కేంద్రాలు వద్ద నాయకులు, అధికారులతో తో మాట్లాడుతూ పర్యవేక్షించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి.



మడకశిర పట్టణంలోని 214, 214 ఏ పోలింగ్ బూత్ దగ్గర వైయస్సార్సీపి నాయకులు ప్రచారం నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆందోళనకు దిగిన మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు



కదిరి బాలుర ఉన్నత పాఠశాలలో పశ్చిమ రాయలసీమపట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అన్నగారు



పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ జరుగుతుండగా పెనుకొండ నియోజకవర్గం రొద్దం ప్రభుత్వ పాఠశాల, పెనుకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద నాయకులతో పోలీసులతో మాట్లాడుతూ పర్యవేక్షణ చేస్తున్న సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి.



నెల్లూరు రామలింగాపురం కర్నాల మిట్ట పోలింగ్ స్టేషన్ వద్ద సిక్స్ టౌన్ సిఐ రాములు నాయక్ చేస్తున్న హడావుడి ఓవరాక్షన్ పై ఘాటుగా స్పందించిన జీద రవిచంద్ర, అబ్దుల్ అజీజ్

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



**ఓటు హక్కును వినియోగించుకున్న ఆలం**

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలలో నార్పల మండల కేంద్రం జెడ్పీ హై స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా మడకశిర పట్టణంలోని జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 214 ఏ నందు ఓటు హక్కును వినియోగించుకున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తనయుడు గుండుమల బాలాజీ ప్రసన్న

ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఓటు వేయడానికి వచ్చిన పెద్దిరెడ్డి తమిళ దొంగ ఓటు





పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యారణ్య స్కూల్లో ఓటు వేస్తున్న అనంతపురం అర్బన్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీ వైకుంఠం ప్రభాకర్ చౌదరి

రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎమ్మెల్సీ ఓటుని వినియోగించుకున్న ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.



రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



భారతదేశానికి గర్వకారణం. చారిత్రాత్మకమైన క్షణం. ఒరిజనల్ సాంగ్ విభాగంలో "నాటు నాటు"కు ఆస్కార్ అందుకోవడం సంతోషకరం. ఆర్ఆర్ఆర్ టీంకు శుభాభినందనలు..

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి నేతలు



రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సోమవారం టీడీపీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఓటుని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం పట్టుభద్రుల ఓటర్లతో కలిసి క్యూలైన్లో పరిటాల శ్రీరామ్ నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించు కావాలని కోరారు. ఓటు వజ్రాయుధం అని అదే మన తలరాతను మారుస్తుంది అని తెలియజేశారు.

**ఎమ్మిగనూరులో...**



ఎమ్మిగనూరు పట్టణంలోని సోమవారం జరిగిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ సంధర్భంగా టిడిపి నేత కబిలకోట ఆదెన్న మాచాని సోమప్ప జిల్లా పరిషత్ ( బాలికల) ఉన్నత పాఠశాలలో ఓటును వినియోగించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధనంకు జనంకు మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. వామపక్ష, విద్యార్థి సంఘాల నేతలతో కలిసి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో పట్టబద్రులు జగన్ సర్కారుకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

**గజపతినగరంలో...**



గజపతినగరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా మరుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు లెంక సత్యనారాయణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటు హక్కును వినియోగించుకున్న గౌతు శిరీష**



పలాస లో టీడీపి ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, టీడీపి నాయకులు వెంకన్న చౌదరి సోమవారం తమ ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని వారు కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి చెందిన పలువురు నేతలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిని చివరికి నెగ్గెది టిడిపినే అని పలువురు నేతల ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

# టీడీపీదే విజయం



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిదే గెలుపు అని ఎమ్మెల్సీ బిటి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోసిగిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతును పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఖచ్చితంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లష్టర్ ఇన్ చార్జ్ భరద్వాజ్ శెట్టి, మండల కన్వీనర్ జ్ఞానేష్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, పంపాపతి, నాడిగేని వీరారెడ్డి, కప్పయ్య గోపాల్ లక్ష్మీకాంత్, ఈరయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు నాడిగేని మహదేవ్, యం పి టి సి సభ్యులు రాజు, వందగల్ మాజీ సర్పంచ్ నరసింహులు, పల్లేపాడు మాజీ సర్పంచ్ చంద్ర, ముగలదొడ్డి శీను, హనుమంతు రెడ్డి, సజ్జలగుడ్డం నరసింహులు, దొడ్డి రంగారెడ్డి, మంజు, బెళగల్ రాజశేఖర్ రెడ్డి, ఘూంపల్లి నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సరళని పరిశీలించిన పుట్టా



మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు, దువ్వూరు, కాజీపేట మండలాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ తీరును మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ టీటీడీ చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ పరిశీలకుడు వేముల కొండ శ్రీనివాస్, దువ్వూరు మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

విశాఖలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కి టీడీపీ ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు తుండగా స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి విశాఖలో పర్యటించడంపై ఎపి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కు టీడీపీ అధినేత చంద్రబాబు ఫిర్యాదు చేశారు. స్థానికేతరుడైన వైవి సుబ్బారెడ్డి పట్టణంలోని బూత్‌లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేయడంపై ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం జిల్లాలో స్థానికేతరుడైనప్పటికీ వైఎస్సాం "సీపీ నేత వైవీ సుబ్బారెడ్డి విశాఖ నగరంలోనే ఉన్నారు. అక్కయ్యపాలెం ప్రాంతంలోని పోలింగ్ బూత్ లలో పర్యటించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్ ల వద్ద తిరుగుతున్న సుబ్బరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పట్టభద్రులు, ఉపాధ్యాయులు మంచి మెసేజ్ ఇవ్వబోతున్నారు: బికె పార్థసారథి




పశ్చిమ రాయలసీమ పట్టుబద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన పరిస్థితి ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బి కే పార్థసారథి మీడియాతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తంగిరాల సౌమ్య, శ్రీరామ్ తాతయ్యలు వినూత్న నిరసన



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామలో సోమవారం వినూత్న రీతిలో నందిగామ జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరామ్ తాతయ్యనిరసన తెలియజేశారు. "జగనన్న ధాన్యం డబ్బులు జగనన్న ధాన్యం డబ్బులు" అని రైతులు నినాదాలు చేశారు. రైతులకు ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని కూర్చుని భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గలలో రైతులకు ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని ఆర్డీవో రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## పోలవరం కాల్వకు మాఫియా చెద

రాష్ట్రంలో మట్టి మాఫియా చెలరేగిపోతూ కోట్ల రూపాయలతో జేబులు నింపుకొంటోంది. మట్టి తవ్వకాలు నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. ఈ మాఫియాకు అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయని, దానికి తగ్గట్టుగానే వారికి ముడుపులు అందుతున్నాయని సమచారం. అన్ని గ్రహణాలు చుట్టి ముట్టినట్టే నత్త నడకన సాగుతున్న పోలవరం పనులు మాదిరిగానే అధికార పార్టీతో పుట్టుకొచ్చిన మాఫియా పోలవరం కుడి కాల్వకు చెద పురుగులా మారిందంటే అతిశయోక్తి కాబోదు. ఈ కాల్వ ద్వారా నీటిని పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు అందించాలన్నది అసలు లక్ష్యం. ఆయా జిల్లాలను అనుసంధానం చేస్తూ పోలవరం కుడి కాలవను తవ్వారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు ప్రారంభించారు. ఆ సమయంలో తమకు నష్టపరిహారం అందలేదంటూ కొందరు రైతులకు కోర్టును ఆశ్రయించడంతో కుడి కాల్వ పనులు ఆగాయి. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన టిడిపి కేసులను ఉపసంహరించుకునేలా రైతులతో సయోధ్య కుదుర్చుకొని కేసులను సంహరించుకునేలా చేసింది. కాల్వ పనులకు మార్గం సుగమం కావడంతో రూ. 3,600 కోట్లతో కుడి కాల్వను పూర్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్ నుంచి 174 కిలోమీటర్ల దూరం వరకు కాలువను తవ్వారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ కాల్వ 55 కిలోమీటర్ల వరకు ఉంది. ఈ కాలువతో వచ్చిన మట్టిని రెండు వైపులా పోశారు. దానితో ఇరువైపులా కరకట్టలను నిర్మించారు. రెండు వైపులా మొత్తం 6 కోట్ల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ వేసారని అంచనా. ఈ మట్టిపై మాఫియా కన్నుపడింది. ఈ కాలువ ఎక్కువ భాగం గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఉంది. అధికార పార్టీల అండదండలు పుష్కలంగా ఉండడంతో కరకట్ట వద్ద మట్టిని మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా తవ్వేస్తుంది. దానిని లారీ మట్టిని రూ. 3 వేల వరకు విక్రయిస్తుందనేది బహిరంగ రహస్యం. ఈ మాఫియా నుంచి వైసిపి నేతలకు, వారి అనుచర గణానికి వారి స్థాయిలో ముడుపులు అందుతున్నాయన్నది నిజం. పోలవరం కుడి కాల్వ వద్ద జరుగుతున్న మట్టి తవ్వకాల విషయంలో సమీప గ్రామాల ప్రజలు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం కావడం గమనార్హం. ఫిర్యాదులు మాత్రం అధికారులు స్వీకరిస్తున్నారు. కానీ, ఎవరి ఆదేశాలో తెలియదు, అటువైపు కన్నెత్తి చూడటానికి కూడా సాహసించడం లేదు. అధికారులా అలసత్వం, చెలరేగిపోతున్న మాఫియా వ్యవహారం గురించి పలువురు హైకోర్టును ఆశ్రయించారు. మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రదేశాలను డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించి హైకోర్టుకు సమర్పించడం విశేషం. అధికారులు చేతులు కలిపి భారీగా ముడుపులు తీసుకుని సహకరించడంతో మట్టి మాఫియాకు హద్దు లేకుండా పోయింది. కుడికాల్వ వద్ద జరుగుతున్న మట్టి తవ్వకాలను తక్షణం నిలుపుదల చేయాలని హైకోర్టు ఆదేశించింది. అమలు చేయాల్సిన అధికారులు జడత్వం వదిలి రంగంలో దిగి మట్టి మాఫియాకు చెక్ పెడతారన్న ఆశ పెద్దగా లేదు. ఎందుకంటే ఈ ప్రభుత్వ హయాంలో కోర్టు ఉత్తర్వులను భేఖాతరు చేస్తున్న విధానం చూస్తుంటే ఇది కూడా ఒక ప్రహసనంలా మారుతుందనడంలో ఏమి సందేహం కనిపించడం లేదు.

## ఒడిదుడుకుల మధ్య స్వదేశీ మదుపరుల మద్దతు




చెరుకూరి కుటుంబరావు

ఎస్వీబీ గ్రూపు పతనం ద్వారా అమెరికా ఆర్థిక విధానం మంచి చెడుల గురించి పెద్దగా ఆందోళన కలిగించని పరిస్థితులు. అమెరికా ఫెడరల్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంపు విషయంలో దూకుడుగానే ఉంటామని బ్యాంక్ ఛైర్మన్ కచ్చితంగా చెప్పిన నేపథ్యం, అమెరికాలో వర్షాకాలంలో సంభవించే తుఫాను భయాందోళనలు. అక్కడ స్వదేశీయంగా మార్కెట్ కు అండదండలు లేకపోవడం వంటి కారణాలతో రెండవ వారంలో స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. అయితే సెన్సెక్స్ 674 పాయింట్లు లేదా 1.13 శాతం పెరిగి 59,135 పాయింట్లకు చేరుకుంది. లేదా ఒక శాతం దిగజారి 13,413కు దిగజారింది. విస్తృత పరిధి గల మార్కెట్‌లు ఇబ్బందుల నుంచి కోలుకొనే సామర్థ్యంతో మంచి ఫలితాలు సాధించారు. ఈ కారణంగా బెంచ్ మార్క్ సూచీల విలువల పతనం, విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ మార్కెట్ నిలదొక్కుకోవడంలో స్వదేశీ మధుపరులు గట్టి పాత్ర పోషించారనే చెప్పాలి. దీనితో స్వదేశీ పెట్టుబడుల పెద్ద ఎత్తున ప్రవహించడంతో స్టాక్ మార్కెట్ జోరు ఏ మాత్రం తగ్గలేదు. అమెరికాలో ప్రస్తుతం వీస్తున్న వేడి గాలులు, కాలం గాని కాలంలో కురిసే వర్షాల వల్ల పంటలు దెబ్బతిని రానున్న నెలల్లో ఆహార కొరత ఏర్పడవచ్చు. ఇది ఇలా ఉంటే నికర ప్రత్యక్ష పన్నులు 17 శాతం వరకు పెరిగి రూ. 13 73 లక్షల కోట్లకు చేరుకుంది. ఆర్థిక సంవత్సరం మొత్తంలో ఇది 83% లక్ష్యంగా ఉంది. పెరిగిన ప్రత్యక్ష పన్నులలో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్నులు ఎక్కువగా ఉండడం గమనించదగ్గ విషయం. 2008 నాటి ఆర్థిక మాంద్యంతో పోల్చుకుంటే ఎస్ వి బి బ్యాంకు రెండవ అతి పెద్ద బ్యాంకింగ్ వ్యవస్థ వైఫల్యంగా చెప్పుకోవాలి. ఈసీబీ వడ్డీ రేట్లు నిర్ణయం, అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, చైనాకు పెట్టుబడులు తరలిపోవడం వంటివి కూడా దీనికి దోహదపడ్డాయి. సిలికాన్ బ్యాంకు విషయం ఒకటే కాదు విస్తృత బ్యాంకులు రోజులు బాగుండి వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పుడు భారీ సంఖ్యలో రుణాలు ఇచ్చాయి కానీ, గమ్మత్తు ఏమిటంటే వడ్డీ రేట్లు నాటకీయంగా పెరిగి ఆశ్చర్యం కలిగించాయి. మార్కెట్లో ఒడిదుడుకులు అందరూ పెట్టుబడిదారులు ఎదుర్కొనేవే. ఇలాంటివి అనివార్యం కాబట్టి భయపడాల్సిన పనిలేదు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టామన్న నిర్ణయం తీసుకుంటే దాని కట్టుబడి ఉండాల్సిందే. భవిష్యత్తు అప్షన్లు, సెక్టార్ల వారీగా పరిస్థితిని పరిశీలిస్తే నిఫ్టీ, నిఫ్టీ బ్యాంక్ ఒక శాతానికి పైగా నష్టాలతో ముగిశాయి. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు స్వదేశీ పెట్టుబడిదారుల గట్టి నిర్ణయాల వల్లే మన మార్కెట్లో నిలదొక్కుగలుగుతున్నాయి. చంచలమైన విదేశీ మదుపరులు ఎప్పుడు లాభాల వెంట పరిగెడుతూనే మార్కెట్లను పతనం చేయటానికి ప్రయత్నిస్తుంటారు. ఈ విషయం ఇన్వెస్టర్లు అందరూ గమనించవలసిన అవసరం ఉంది.

## ఐఏఎస్, ఐపీఎస్‌ల తీరుపై కోర్టుని ఆశ్రయిస్తాం: బోండా ఉమ



జగన్మోహన్ రెడ్డిపాలనలో ప్రజాస్వామ్యం ఎంతదారుణంగా అపహాస్యానికి గురవుతోందో చెప్పడానికి రాష్ట్రంలో నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని, గెలుపుకోసం ఏ ముఖ్యమంత్రి, ఏ అధికార యంత్రాంగం దేశ చరిత్రలో ఎన్నడూ చేయని దుర్మార్గపు ఆలోచనలు చేశారని సోమవారం విలేకరులతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. 'తిరుపతిలోని ఓ పోలింగ్ బూత్ లో అనర్హులైన ఆటోడ్రైవర్లు ఓట్లువేశారు. వారువేసిన దొంగ ఓట్లకోసం స్థానిక విద్యుత్ ఏఈసంతకాన్ని వైసీపీనేతలే ఫోర్జరీచేశారు. గ్రాడ్యుయేట్స్ కు మాత్ర మే ఉండాల్సిన ఓటుని 5, 6, 7, 10వ తరగతి చదివినవారికి కూడా కల్పించారు. ఒక్క తిరు పతే కాదు. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన దొంగఓట్ల వివరాలపై ఆధారాలతోసహా టీడీపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేశ్ కుమార్ మీనాకు ఫిర్యాదుచేసింది. అధికారం, డబ్బుమదంతో ఎన్నికలు నిర్వహిస్తుంటే రాష్ట్రఎన్నికల కమిషనర్ ఏంచేస్తున్నారు. టీడీపీ ఫిర్యాదులపై ముఖేశ్ కుమార్ మీనా స్పందించలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని, డబ్బుమదంతో పాలకులు ఎన్నికల్ని ఈ విధంగా ప్రహసనంగా మారుస్తుంటే, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఏంచేస్తున్నారు? మేం ఇచ్చినఫిర్యాదులపై అసలు సీఈసీ చర్యలు తీసుకున్నారా? టీడీపీ ఫిర్యాదుపై సీఈసీ స్పందించకపోబట్టే, నేడు రాష్ట్రవ్యా ప్తంగా వైసీపీనేతలు, అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు బూత్ క్యాప్చర్లు, రిగ్గింగులు చేశారు. ఇవన్నీ చేసేబదులు తమవారే గెలిచారని అధికారులతో ప్రకటింపచేసుకుంటే సరిపోయేది కదా! తిరుపతిలో ఇద్దరు కార్పొరేటర్లు గతంలోసమర్పించిన ఎన్నికల అఫిడవిట్లలో ఇంటర్ చదివారని చెప్పారు. మునిరత్నంరెడ్డి, ఎస్.కే.బాబు అనే ఇద్దరు వైసీపీకార్పొరేటర్లకు గ్రాడ్యు యేట్స్ ఎలా అయ్యారు? మునిరత్నం రెడ్డి పోలింగ్ బూత్ నెం-228లో, 156వ ఓటు వేసేశాడు. బాబు కూడా తనఓటు వినియోగించుకున్నాడు. వారిపై తాము రాష్ట్రఎన్నికల అధికారికి ఫిర్యాదుచేసినా వారిపేర్లు ఓటర్లజాబితానుంచి ఎందుకు తొలగించలేదు? ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 45రోజులనుంచీ పాదయాత్రచేస్తున్న లోకేశ్ ను బయటకుపంపిన పోలీస్ అధికారులు, ఎమ్మెల్సీ ఎన్నికలుజరిగే ప్రాంతాల్లో యథేచ్ఛగా తిరుగుతున్న వైసీపీనే తల్ని ఎందుకు ఉపేక్షించారు. విశాఖపట్నంలో వై.వీ.సుబ్బారెడ్డి పోలింగ్ బూత్ లవద్ద చేస్తు న్న ప్రచారం పోలీసులకు, రాష్ట్రఎన్నికల సంఘానికి కనిపించలేదా? తిరుపతిలో వైసీపీఎమ్మె ల్యే భూమనకరుణాకర్ రెడ్డి, అతనికుమారుడు అభినయ్ రెడ్డి పోలింగ్ బూత్ లలోకి వెళ్లి, దొంగఓట్లు వేయిస్తుంటే పోలీసులు చోద్యంచూశారు. వారినిఎలా అనుమతిస్తారని ప్రశ్నించిన పాపానికి టీడీపీఏజెంట్లను పోలీసులు అరెస్ట్ చేసి, స్టేషన్ కు తరలించారు. ఏకారణం లేకుండా ఎన్నికల ఏజెంట్లను అరెస్ట్ చేసేఅధికారం పోలీసులకు ఉందా? పులిగోరు రాముసహా, 30 మంది టీడీపీ నేతల్ని, ఏజెంట్లను పోలీసులు అకారణంగా అరెస్ట్ చేశారు. పోలీసులు తప్పుడు అరె స్టులకు పరిమితమైతే, ఎమ్మెల్యే ఆయనకుమారుడు వారిఅనుచరులతో కలిసి ఇష్టానుసా రం రిగ్గింగ్ చేసుకున్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం జగన్ అధికారం, డబ్బు, మద్యం, గంజాయి, కరెన్సీ నే నమ్ముకున్నాడు. ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఉండి జగన్ ఆదేశాలతో పనిచేసినవారంతా న్యాయస్థానాల శిక్షకు గురికాకతప్పదు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత మిథున్ రెడ్డికి లేదు. ఒక వైపు బహిరంగ చర్చకు వస్తానని చెప్పి, మరొక వైపు ఎలక్షన్ కోడ్ ఉందని జిల్లాలో లోకేష్‌ని ఉండనీయకుండా చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై ఏరోజైనా సరే బహిరంగ చర్చకు టీడీపీ సిద్ధం. - బోండా ఉమామహేశ్వరరావు

# బోగస్ ఓట్లతో గెలుపు కోసం వైసిపి కుటిల యత్నాలు: వర్ల

రాష్ట్రమంతా దొంగఓట్లమయమైందని, బోగస్ ఓట్లతో గెలవడానికి అధికారపార్టీ చేయాల్సిందం తా చేసిందని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ లిస్ట్ 20 నుంచి 30శాతం వరకు దొంగఓట్లతోనే నిం డిపోయిందని, ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవా లని రాష్ట్రఎన్నికల కమిషనర్ ని కోరినా, చర్యలు లేవని, ఏపీ సీఈఓసహా, మరికొందరు కలెక్టర్లు, ఐపీఎస్ లు బాధ్యతారాహిత్యంగా వ్య వహరిందారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు . ఎమ్మెల్యే భూమనకరుణాకర్ రెడ్డి, అతనికుమారుడు అభినయ్ రెడ్డిని ఎన్నికల బూత్ లోకి అనుమతించిన పోలీసులు నిజమైన పోలీసులేనా? పోలీసులు సరైనవారైతే ఎమ్మెల్యే అతని కుమారుణ్ణి అరెస్ట్ చేసేవారు."డిగ్రీచదవని విజయ అనేమహిళ యథేచ్ఛగా పట్టభద్రుల ఎన్నికల్లో తిరుపతిలో ఓటువే యడానికి వచ్చింది. ఆమెను టీడీపీవాళ్లు ఏంచదివావని ప్రశ్నిస్తే, తమిళంలో పదో తరగతి చదివానని, డిగ్రీచదవలేదని చెప్పి తెల్లమొహంవేసింది. (పోలింగ్ బూత్ లో ఆమెను చెబుతున్న మాటల వీడియోను ఈసందర్భంగా రామయ్య విలేకరులకు ప్రదర్శించారు). వైసీపీఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఏఅధికారం, హెూదాతో పోలింగ్ బూత్ లలో తిరిగారు. ఆయన కుమారుడు అభినయ్ రెడ్డికూడా ఆయనతో కలిసి బూత్ బూత్ కు తిరిగారు. 233/8 బూత్ లో కరుణాకర్ రెడ్డికి ఓటుఉందా? ఆ బూత్ లో ప్రవేశించడానికి స్థానిక ఎమ్మె ల్యేకి, ఆయనకుమారుడికి ఏంఅధికారముంది? వారిని బూత్ నుంచి బయటకుపంపాలన్న టీడీపీ ఏజెంట్లు, నేతల్ని పోలీసులే అరెస్ట్ చేస్తారా? ఎమ్మెల్యేని, ఆయనకుమారుడిని బూత్ లోకి అనుమతించిన ఎస్సైని సస్పెండ్ చేయకుండా, పోలీసులు టీడీపీవాళ్లను అరెస్ట్ చేయడం రాజ్యాంగవిరుద్ధంకాదా? ఎమ్మెల్యేని, ఆయనకుమారుడిని పోలింగ్ బూత్ లోకి అనుమతించమని రాష్ట్ర ఎన్నికలకమిషనర్ ప్రత్యేకంగా తాఖీదుఇచ్చారా? (టీడీపీనేతల్ని అరెస్ట్ చేసి పోలీసులు తీసుకెళ్తున్న దృశ్యాలను రామయ్య విలేకరులకు ప్రదర్శించారు) వారిద్దరిని సాదరంగా పోలింగ్ బూత్ లలోకి ఆహ్వానించిన తిరుపతి ఎస్పీ నిజంగా గొప్పవ్యక్తి అనే చెప్పాలి. ఇలాంటి అనేకదారుణాలకు రాష్ట్ర ఎన్నికలకమిషనర్ వంతపాడారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల తంతు అధికారం, డబ్బు, ప్రలోభాలతో నిర్వీర్యమవుతుంటే, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చోద్యంచూస్తుంటే, కేంద్రఎన్నికల సంఘం ఏంచేస్తోంది? సెంట్రల్ ఎన్నికల కమిషనర్ విజయకుమార్ కు ఇవేవీ కనిపించడంలేదా? ఎన్నికలవేళ టీడీపీకి ఒకన్యాయం... వైసీపీకి మరోన్యాయమా? నేడు తిరుపతిసహా, రాష్ట్రంలో అధికారపార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్నికలఅక్రమాల వివరాల్ని ఆధారాలతోసహా రాష్ట్రఎన్నికల అధికారికి పంపాము. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిత్వంలో ఎన్నికల ప్రక్రియ ఒకప్రహ సనంగా మారింది. ఎన్నికల్లో



గెలుపుకోసం ముఖ్యమంత్రి, అధికార యంత్రాంగం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీచేస్తున్నారు. 20 నుంచి30శాతం దొంగఓట్లతో జరిగే ఎన్నికకూడా ఒక ఎన్నికేనా? తిరుపతిలోని దొడ్డాపురం వీధిలోని ఓ పోలింగ్ బూత్ లో ఎస్సై దగ్గరుండి మరీ దొంగఓటర్లను బూత్ లోకి పంపిస్తున్నాడు. ఈవ్యవహారాన్ని ఇంతటితో వదిలేదిలేదు. తిరుపతిఎస్పీ, కలెక్టర్లు దొంగఓట్లు ఉన్నాయని తెలిసివాటిపై చర్యలు తసుకోకుండా చోద్యం చూశారు. రాష్ట్రఎన్నికలకమిషనర్ ముఖేశ్ కుమార్ మీనా ఈ ఎన్నికలపై వాస్తవాలతో కూడిన కచ్చితమైన నివేదికను తయారుచేసి, కేంద్రఎన్నికలకమిషనర్ కుపంపాలి. ఏపీలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ఒకఎన్నికలేనా? ఇలాంటి విధానాలతో గెలవాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డి గెలుపు ఒకగెలుపేనా? అది నిజమైన గెలుపుకాదు..దొడ్డిదారిన గెలిచిన గెలుపు. రాష్ట్రసీఈసీ, కేంద్రఎన్నికల కమిషన ర్ ఈ బాగోతంపై చర్యలుతీసుకోకుంటే హైకోర్ట్ ని ఆశ్రయిస్తాం. మారెడ్డిగారు చూసుకుంటారులే అని ఎన్నికల్లో ప్రజాస్వామ్యవిరుద్ధంగా వ్యవహరించి, హద్దులుమీరిన అధికారులెవర్నీ వదిలిపెట్టం. ఓటుకి రూ.1000 పంచండి, ఎన్నికల ప్రక్రియని అపహాస్యం చేయండని బహిరంగంగా చెప్పిన, మంత్రి ఉషశ్రీచరణ్ ని ఇంకా కేబినెట్లో కొనసాగించడం జగన్ పరిపాలన తీరుకి నిదర్శనం. ప్రభుత్వంతప్పులు చేస్తుంటే, ప్రజలు ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్న తీరుని, రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియని టీడీపీఅధినేత చంద్రబాబు ప్రతినిమిషం గమనిస్తున్నారు. తప్పుచేసినవారిని, ఓవరాక్షన్ చేసినవారిని, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించేవారిని ఎవరినీవదిలిపెట్టం. కలెక్టర్లు అయినా, ఎస్పీలు అయినాసరే ఎవరినీవదలం. మా రెడ్డిగారు ఉన్నారు..కాపాడతారులే అని అనుకునే అధికారులంతా చట్టంచేతిల్లో దెబ్బతింటారు. కావాలని, తెలిసీ పోలీసులు, అధికా రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తారు. పదోతరగతి చదవిన మహిళ ఓటేస్తుంటే, చోద్యంచూసిన జగన్ ప్రభుత్వం కూడా ఒక ప్రభుత్వమేనా? అధికార పార్టీవారు బహిరంగంగా చట్టాన్నిచెరబట్టి, ఇష్టానుసారం మానభంగం చేస్తుంటే, తిరుపతి ఎస్పీ, కలెక్టర్ చోద్యంచూడటం సిగ్గుచేటు. మహిళామంత్రి ఓటుకి రూ.1000చొప్పున పంచం డి అని బహిరంగంగా చెబుతున్న దృశ్యాలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయినా, ఆమెపై చర్యలు తీసుకోరా? దొంగతనంచేయమని, డబ్బుపంచమని, ఎన్నికలప్రక్రియని అపహాస్యం చేయమని చెప్పిన మంత్రి ఉషశ్రీచరణ్ ఇంకా కేబినెట్ లో కొనసాగుతుందంటే, జగ్మోహన్ రెడ్డి పరిపాలన ఎలాఉందో అర్థమవుతోంది. దొంగఓట్లను అరికట్టి తప్పులు సరిదిద్దాల్సిన కలెక్టర్ డేటాఎంట్రీలో పొరపాట్లు జరిగాయంటూ, నిస్సిగ్గుగా దొంగఓట్ల ప్రక్రియని సమర్థిస్తారా? ఎన్నికలతంతు ముగిసిన వెంటనే టీడీపీ హైకోర్టు ని ఆశ్రయించి తీరుతుంది. దొంగఓటర్లుగా నమోదైనవారు పోలింగ్ బూత్ లకు వస్తే వారుకూడా శిక్షార్హులే అవుతారు. వారుఓటేసిన తర్వాత కూడా టీడీపీ వారిని విడిచిపెట్టదు." అని రామయ్య తీవ్రస్వరంతో హెచ్చరించారు.

**రాష్ట్రంలో చట్టాలు వైసీపీనేతలకు వర్తించవా?**

" ఈ చట్టం అందరికీ వర్తించదా అని రాష్ట్రంలోఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లోని అధికారగణాన్ని మీడియాసాక్షిగా ప్రశ్నిస్తున్నాం. ముఖ్యమంత్రి బాబాయ్, టీటీడీ ఛైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డి విశాఖపట్నంలో పోలింగ్ బూత్ లవద్ద ప్రచారంచేస్తుంటే, రాష్ట్ర ఎన్నికల ప్ర ధానాధికారి ముకేశ్ కుమార్ మీనా ఏంచేస్తున్నారు? పోలీస్ అధికారులు దగ్గరుండి మరీ సుబ్బారెడ్డితో పోలింగ్ బూత్ లవద్ద ప్రచారంచేయించడం ఏమిటి? సుబ్బారెడ్డి ఓటర్లకు దండా లుపెడుతూ, పోలింగ్ బూత్ లవద్దకు వస్తే, విశాఖపట్నం కలెక్టర్, ఎస్పీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారా? యువగళం పాదయాత్రచేసుకుంటున్న లోకేశ్ కువర్తించిన ఎమ్మె ల్సీ ఎన్నికలకోడ్ వై.వీ.సుబ్బారెడ్డికి వర్తించదా? లోకేశ్ అసలు జిల్లాలోనే ఉండటానికి వీల్లేద ని ఉమ్మడి చిత్తూరునుంచి పంపించిన అధికారులు, పోలీసులు ఒంగోలుకుచెందిన వై.వీ.సు బ్బారెడ్డిని విశాఖపట్నంలో ఎలా ఉండనిచ్చారు? పోలింగ్ బూత్ లవద్ద ప్రచారానికి ఎలా అనుమతించారు? పోలింగ్ జరుగుతుంటే, వైసీపీకండువా వేసుకొని సుబ్బారెడ్డి ప్రచారం చే స్తుంటే చోద్యంచూసిన అధికారులు, పోలీసులు అసలు నిజమైనవారేనా?..లేక వైసీపీ మను షులా? మా ప్రభుత్వం.. మా సుబ్బారెడ్డి.. మా పోలీసులు.. మా ప్రభుత్వాధికారులు అన్న ట్లు వ్యవహరిస్తున్నారు. వై.వీ.సుబ్బారెడ్డి విశాఖపట్నంలో వీధివీధి తిరుగుతూ ప్రచారంచేస్తు న్న తీరుపై డీజీపీ ఏం సమాధానంచెబుతారు?

**తిరుపతి ఎమ్మెల్సీ స్థానాన్ని జగన్ కు కానుకగా ఇవ్వడమే వారి ధ్యేయమా?**

తిరుపతి జిల్లా ఎస్పీ, కలెక్టర్లు ఎమ్మెల్సీ ఎన్నికలనాడే విధినిర్వహణ వదిలేసి జగన్ రుణం తీర్చుకుంటున్నారు. ఫిర్యాదుచేయడానికి టీడీపీనేతలు తిరుపతి ఎస్పీకి ఫోన్ చేస్తే, ఆయన ఫోన్ కూడా ఎత్తడంలేదు. తిరుపతి ఎస్పీ, కలెక్టర్ల వ్యవహారశైలి దొంగఓట్లే కరెక్ట్ అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. వారిద్దరూ దొంగఓట్లు వేయించి, టీడీపీవారిని అరెస్ట్ చేయించి, అనర్హులతో దొంగఓట్లు వేయించి, ఆ ఎమ్మెల్సీ స్థానాన్ని జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని తీర్మానించుకున్నారు. ఏం తప్పుచేశారని తిరుపతి ఎస్పీ టీడీపీవారిని అరెస్ట్ చేయించి, సెల్లో వేయించారు? పోలింగ్ బూత్ లోకి వచ్చిన ఎమ్మెల్యే భూమనకరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్ రెడ్డిని వదిలేసి, వారుఎందుకువచ్చారని ప్రశ్నించిన టీడీపీవారిని అరెస్ట్ చే యడం ఎలాంటి చట్టమో తిరుపతిఎస్పీ చెప్పాలి. ఎక్కడికక్కడ దాదాపు తిరుపతి లో 50మంది టీడీపీనేతల్ని అరెస్ట్ చేశారు. ఏంతప్పుచేశారని పోలీసులు వారిని అరెస్ట్ చేశారు? రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉనికికే ప్రశ్నలు. ఏర్పేడులో సీఐ శ్రీహరి, నగరిసీఐ వాసంతి టీడీపీవారిని అడ్డుకుంటూ, ఎక్కడలేని ఆనందం పొందుతున్నారు. ఇద్దరు సీఐలను తక్షణమే విధినిర్వహణ నుంచి తప్పించి, వీఆర్ కు పంపాలని ఎన్నికల కమిషన్ ను కోరుతున్నాం. తిరుపతి సంజయ్ గాంధీ కాలనీలో ఎన్నికల విధుల్లో ఉన్న ఎస్సై శ్రీనివాసరావు వైసీపీవారు దొంగఓట్లు వేసుకునేలా గ్రీన్ ఛానల్ ఏర్పాటుచేశాడు. టీడీపీవారుఎవరూ పోలింగ్ బూత్ లలో ఉండటానికి వీల్లేదంటూ, వైసీపీవారి భుజాలపై చేతులేసి మరీలోపలికి తీసుకెళ్తున్నాడు. ఎస్సై శ్రీనివాసరావుని కూడా ఎన్నికలవిధుల నుంచి తప్పించి, సమర్థుడైన ఎస్సైని అతనిస్థానంలో నియమించాలి. తిరుపతిలో ఓట్లువేయడానికి వచ్చేవారికి స్లిప్ లు ఇవ్వడం కోసంఅధికారులు వేసుకున్న టెంట్లో కూర్చొని వైసీపీవారు బిర్యానీలు తింటున్నారు. తిరుపతి టౌన్ బ్యాంక్ ఛైర్మన్ గా ఉన్న రామారావు అనేవ్యక్తి ఆటోడ్రైవర్లంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటువేయడానికి రావాలంటూ ఫోన్లో ఆదేశించిన అతని మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అతను ఆటోడ్రైవర్లను ఓట్లేయడానికి రమ్మంటున్న ఫోన్ సంభాషణల వివరాల్ని తాము రాత్రే ఎన్నికలకమిషనర్ కు పంపించాము. కానీ దానిపై ఎలాంటిచర్యలు లేవు.

**జగన్మోహన్ రెడ్డి, అధికారయంత్రాంగం ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా, చట్టబద్ధంగా నిర్వహిస్తే పదేపదే తాము మీడియాముందుకు ఎందుకొస్తాం?**

కడపజిల్లా పులివెందుల (ముఖ్యమంత్రి నియోజకవర్గం) లో లింగాలగ్రామం బూత్ నెం-80లో పోలీసులు పోలింగ్ బూత్ ఉన్న పాఠశాలకు గేట్లువేసేసి, రిగ్గింగ్ మొద లెట్టారు. 4 గంటలకు పోలింగ్ ముగియాల్సి ఉంటే, స్థానికవైసీపీనేతలు బూత్ ను అధీనంలోకి తీసుకొని పోలీసులతో కలిసి రిగ్గింగ్ కు తెరలేపారు. అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి వెళ్లిన టీడీపీనేత బీటెక్ రవిపై వైసీపీనేతలు, కార్యకర్తలు దాడిచేస్తే, పోలీసులు వారిని నిలువరించకుండా మాపార్టీనేతను అరెస్ట్ చేశారు. రిగ్గింగ్ ఆపి, టీడీపీనేతను వెంటనే విడుదలచేయాలని కడపఎస్పీకి తాను ఫోన్ చేశాను. రాష్ట్రంలోని పోలింగ్ బూత్ లవద్ద టీడీపీవాళ్లు లేకుండా తరిమేయడం ఏమిటి? భవిష్యత్ లో జగన్ అన్నిఎన్నికలు ఇలానే నిర్వహించాలనుకుంటున్నారా? అని వర్ల రామయ్య అన్నారు.



సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కేంద్రమంత్రిగా లేదా జాతీయ రాజకీయాల్లో మరింత కాలం కొనసాగి ఉంటే బాగుండేది.ఉప రాష్ట్రపతి పదవి అత్యుత్తమైనదే అయినా అధికారాలు పరిమితం.

- రజనీకాంత్, తమిళ సూపర్‌స్టార్

# ఓఆర్‌ఓపిపై రక్షణశాఖను నిలదీసిన 'సుప్రీం'

## ఇంటిని చక్కదిద్దుకోవాలని వ్యాఖ్య



సాయుధ బలగాలకు చెందిన అర్హులైన పింఛనుదారులకు నాలుగు విడతల్లో వన్ ర్యాంక్ వన్ పెన్షన్ (ఓఆర్‌ఓపీ) కింద బకాయిల చెల్లింపునకు సంబంధించి రక్షణ మంత్రిత్వ శాఖ చేసిన కమ్యూనికే షన్‌పై సుప్రీం కోర్టు సోమ వారం ఆక్షేపణ తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మా సనం మంత్రిత్వ శాఖ తన 'ఇంటిని చక్కదిద్దాలని' కోరింది. నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోకపోతే ధిక్కార నోటీసు జారీ చేస్తామని హెచ్చరించింది. ఓఆర్‌ఓపీకి సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాల్సిన అవసరం ఉందని,. కోర్టు ఆదేశించినప్పటికీ వాయిదాల పద్ధతిలో బకాయిలు చెల్లించాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. బకాయిలను నాలుగు కాకుండా ఒకే విడతలో చెల్లించాలని కేంద్రాన్ని ఆదే శించాలని కోరుతూ మాజీ సైనికుల బృందం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలో సుమారు నాలుగు లక్షల మంది పెన్షనర్లు మరణించారని మాజీ సైనికుల బృందం తెలిపింది. 2023 జనవరి 9న సాయుధ పింఛనుదారులకు మార్చి 15లోగా బకాయిలు చెల్లించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. అయితే, కొద్దిరోజుల తర్వాత, జనవరి 20న డిఫెన్స్ సెక్రటరీ శాఖ బకాయిలను నాలుగు విడతలుగా చెల్లిస్తారని నోటిఫికేషన్ జారీచేసింది. సెక్రటరీ తన వైఖరిని వివరిస్తూ వ్యక్తిగత అఫిడవిట్ దాఖలు చేయాలని బెంచ్ ఇప్పుడు ఆదేశించింది. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి, 'కోర్టు వ్యవహారాలు న్యాయంగా జరగా'లని నిర్ద్వంద్వంగా చెప్పారు. 'ఇది యుద్ధం కాదు, చట్టబద్ధమైన నియమం. మీ ఇంటిని చక్కదిద్దండి' అన్నారాయన. హోలీ సెలవుల తర్వాత సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ అంశాన్ని పోస్ట్ చేసింది. జనవరి 9వ తేదీన జరిగిన విచారణలో కేంద్రం తరపున వాదిస్తున్న న్యాయవాది అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి మాట్లాడుతూ ఈ విషయాన్ని వ్యక్తి గతంగా పర్యవేక్షిస్తానని. త్వరలో బకాయిలు చెల్లించేలా చూస్తామని చెప్పారు. జాబితా తుది స్క్రీనింగ్ దశలో ఉందని, రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఫైలు ఆర్థికశాఖలో ఉందని తెలిపారు. 2022 మార్చి 16న ఇచ్చిన తీర్పు ప్రకారం గత ఏడాది జూన్‌లో మొట్ట మొదటగా దానిని గణించి, చెల్లింపులు చేయడానికి మూడునెలలు కోరిన తర్వా త, బకాయిలు చెల్లించడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన రెండవ పొడిగింపులు ముగిసి పోయాయి. 2015 నవంబర్ 7నాటి కమ్యూనికేషన్ పరంగా తీర్పు చెప్పింది. ఓఆర్‌ఓపీ ప్రయోజనం 2014 జూలై 1 నుంచి అమలులోకి వస్తుందని 'భవిష్యత్తు లో, ప్రతి ఐదేళ్లకు ఒకసారి పెన్షన్ తిరిగి నిర్ణయిస్తారని కమ్యూనికేషన్ పేర్కొంది. సాయుధ దళాలకు చెందిన అర్హులైన పింఛనుదారులందరికీ చెల్లించాల్సిన బకాయిలను మూడునెలల వ్యవధిలో లెక్కించి తదనుగుణంగా చెల్లించాలని సుప్రీం కోర్టు తన తీర్పులో పేర్కొంది.

## రాహుల్ వ్యాఖ్యలపై ఉభయసభల్లో గందరగోళం

సోమవారం ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం జరగడంతో లోక్‌సభ, రాజ్యసభ రెండూ మధ్యాహ్నం రెండుగంటలకు వాయిదా పడ్డాయి. నెల రోజుల విరామం తర్వాత సోమవారం పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభ మయ్యాయి. అయితే బ్రిటన్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ట్రెజరీ బెంచ్ తీవ్ర అభ్యంతరం చెప్పగా ప్రతిపక్షాలు రాహుల్ వ్యాఖ్యలకు విపరీతార్థాలు తీయవద్దని వాదించాయి. రాహుల్ గాంధీని విమర్శించినందుకు రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధంకర్‌పై కాంగ్రెస్ చేసిన విమర్శలను బీజేపీ సభ్యులు తప్పుపట్టారు. రాహుల్ గాంధీ ఆర్‌ఎస్ఎస్ ఒక రహస్య సమాజమని, ముస్లిం బ్రదర్‌హుడ్‌తో పోల్చారని, దీని అర్థమేమిటో కాంగ్రెస్ వివరించాలని బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ నెలలో తన వారపు బ్రిటన్ పర్యటనలో రాహుల్ బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ ప్రజాస్వామ్యంపై దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు. ఇది జాతిని అవమానించడమేనని, రాహుల్ తక్షణం క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. దాంతో రెండుసభల్లోను గందరగోలం తలెత్తడంతో ఉభయసభలూ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

## ఆజాన్ నాకు తలనొప్పి: కర్ణాటక బీజేపి ఎమ్మెల్యే

తాను ఎక్కడికి వెళ్లినా (అజాన్) తలనొప్పి తప్పడం లేదని కర్ణాటక లో ఎన్నికల సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే ఈశ్వరప్ప అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినందున ఇది త్వరలోనే ముగుస్తుందనడం లో సందేహం లేదని ఆయన పేర్కొ న్నారు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే కేఎస్ ఈశ్వరప్ప రోజుకు ఐదు సార్లు మసీదుల నుంచి ప్రార్థనకు పిలుపునిచ్చే 'ఆజాన్'పై చేసిన వ్యాఖ్యలతో వివాదం చెలరేగింది. ఎన్నికల నేపథ్యంలో కర్ణాటకలోని మంగళూరులో జరిగిన బహిరంగ సభలో ఈశ్వరప్ప ప్రసంగించారు.

## మెడికల్ ఎమర్జెన్సీతో కరాచికి ఇండిగో మళ్లింపు

జాతీయ రాజధాని న్యూఢిల్లీ నుంచి దోహాకు వెళ్లే ఇండిగో విమానంలో వైద్య అత్యవసర పరిస్థితి కారణంగా కరాచీకి మళ్లించామని సోమవారం విమానయాన సంస్థ తెలిపింది. మెడికల్ ఎమర్జెన్సీ కారణంగా 6ఇ-1736 విమానం మళ్లించబడింది. అయితే "దురదృష్టవశాత్తు, రాగానే, ప్రయాణీకుడు చనిపోయినట్లు విమానాశ్రయ వైద్య బృందం ప్రకటించింది.

# ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌కు అభినందనల వర్షం



రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని 'నాటునాటు' పాటకు ఆస్కార్ అవార్డు రావడంతో దేశంలోని సినీరంగం నుంచే కాకుండా రాజకీయ నేతల కూాడా అభినందనలతో చిత్రం యూనిట్‌ను ముంచెత్తుతున్నారు. "నాటు నాటు" ఆస్కార్‌ను గెలుచుకోవడంతో భారతదేశం గర్విస్తోందని, ఉప్పొంగి పోయిందని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అన్నారు. ఈ పాట రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోయేదిగా ఉంటుందని కొనియాడారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జై రాం రమేశ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభృతులు కూడా ఆర్ఆర్ఆర్ యూనిట్‌కు అభినందనలు చెప్పారు. డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో గెలుపొందిన తొలి భారతీయ నిర్మాణంగా 95వ అకాడమీ అవార్డ్సలో చరిత్ర సృష్టించిన తర్వాత తమిళ డాక్యుమెంటరీ "ది ఎలిఫెంట్ విస్పరర్స్" మొత్తం బృందాన్ని కూడా వారు అభినందించారు.

# కశ్మీర్‌లో భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం

అనంత్‌నాగ్‌లోని రఖ్ మోమిన్ డాంగి ప్రాంతంలో సోమవారం ఎల్ఈటీ రహస్య స్థావరాన్ని ఛేదించారు. పునరుద్ధరణలో ఐదు ఐఈడీలున్నాయి.యొక్క ప్రోగ్రాం చేసిన పీటీడీ టైమర్ పరికరాలు, రిమోట్ కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్, ఆరు డిటోనేటర్లు, మూడు పిస్టల్స్, ఐదు పిస్టల్ మ్యాగజైన్‌లు, 9 ఎఎం రౌండ్‌లు, నాలుగు రిమోట్ కంట్రోల్‌లు, పదమూడు బ్యాటరీలు దొరికాయి. రిమోట్ కంట్రోల్డ్ ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాలు, ప్రోగ్రామ్ చేసిన టైమర్ పరికరాలను కలిగి ఉన్న లష్కరే తోయిబా రహస్య స్థావరం నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూ కశ్మీర్ పోలీసులు తెలిపారు.

## మార్పు కోసం ముందుకు సాగండి : ముర్ము



యథాతథ స్థితిని కొనసాగించాలనే ధోరణి చాలా సందర్భాల్లో కనిపిస్తున్నందున సివిల్ సర్వెంట్లు మంచి కోసం మార్పు అనే ఆలోచనతో ముందుకు సాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో 124వ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు హాజరైన రాష్ట్ర సివిల్ సర్వీసెస్ అధికారులను ముర్ము, రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతిని కలిసి భారత పరిపాలనా సేవల్లోకి పదోన్నతి పొందడం, ప్రవేశం గురించి అభినందించారు.

దాదాపు అధికారులంతా 20 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో రాష్ట్ర ప్రభుత్వాల్లో సేవలందించారని, ఆ సమయంలో వారు అనేక సవాళ్లను ఎదుర్కొని కఠిన నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్రపతి అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

చైనా ప్రధానిగా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అత్యంత నమ్మకస్తుడైన లీ కియాంగ్ (63) నియమితులయ్యారు. పాలక చైనా కమ్యూనిస్టు పార్టీ (సీపీసీ) తీసుకున్న ఈ నిర్ణయానికి నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సు ఈ మేరకు లాంఛనంగా ఆమోదముద్ర వేసింది.



# తెలుగు 'నాటు నాటు'కు ఆస్కార్ పట్టాభిషేకం

## అంతర్జాతీయ ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విజేత



లాస్ ఏంజెల్స్ - ఆస్కార్ 2923 వేదికను అచ్చ తెలుగుపాట 'నాటు నాటు....' నాట్యం చేయించింది. రాజమౌళి దర్శకత్వంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలోని పాట ఆస్కార్ వేదికను ఉర్రూతలూగించింది. తద్వారా అంతర్జాతీయ వేదికపై మొట్టమొదటిసారి ఒక తెలుగుపాటకు జ్యూరీ సభ్యులు, అంతర్జాతీయ సినిమా నిర్మాతలు, నిర్ణేతలు ఫిదా అయ్యారు. జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌ల నృత్యానికి నోరెళ్లబెట్టి చూస్తుండిపోయారు. ఈ పాటకు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అకాడమి అవార్డుకు ఎన్నికైంది. దాంతో ఆస్కార్ గెలుచుకున్న తొలి భారతీయ ట్రాక్‌గా చరిత్ర సృష్టించింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన 95వ అకాడమీ అవార్డ్స్‌లో ఉత్తమ చిత్రం అవార్డు "ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్"కు లభించింది. యోహ్ ఉత్తమ నటి ట్రోఫీని గెలుచుకున్న మొదటి ఆసియా మహిళ అయ్యారు. అయితే బ్రెండన్ ఫ్రేజర్ "ది వేల్"లో అధిక బరువు గల రిక్లూజివ్ ప్రొఫెసర్‌గా తన ఉత్తమ నటుడు అవార్డుతో సెంటర్ స్టేజ్‌కి తిరిగి వచ్చాడు. ఫిల్మ్ మేకింగ్ ద్వయం డేనియల్ క్వాన్, డేనియల్ స్కీనెర్ట్‌ను డేనియల్స్ అని పిలుస్తారు. "ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్"కి దర్శకత్వం, ఒరిజినల్ స్క్రీన్ ప్లే రెండింటినీ గెలుచుకుంది. ఉత్తమ చిత్రం: "ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్‌కు, డానియల్ క్వాన్, డానియల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్)లకు ఉత్తమ దర్శకులు, ఉత్తమ నటి: "ఎవ్రీథింగ్ ఎవ్రీథింగ్ ఆల్ ఎట్ వన్స్" చిత్రానికి మిచెల్ యోహ్‌కు, ఉత్తమ నటుడు: "ది వేల్" చిత్రానికి బ్రెండన్ ఫ్రేజర్‌కు లభించాయి. బెస్ట్ ఫిల్మ్ ఎడిటింగ్‌కు "ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్" ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్‌గా "గిల్లెర్మో డెల్ టోరోస్ పినోచియో" ఎంపికయ్యాయి. ఉత్తమ అంతర్జాతీయ చలనచిత్రంగా "ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్" ఎన్నికైంది. ఉత్తమ సంగీతం (ఒరిజినల్ స్కోర్): "ఆల్ క్వైట్ ఆన్ ది వెస్టర్న్ ఫ్రంట్" కోసం వోల్కర్ బెర్టెల్‌మాన్, ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్: "అవతార్: ది వే ఆఫ్ వాటర్", ఉత్తమ ధ్వని: "టాప్ గన్: మావెరిక్"ను ఎంపికచేశారు.

## నేడు న్యూజిలాండ్‌లో ఎమర్జెన్సీ ఎత్తివేత



వెల్లింగ్టన్ - గత నెలలో గాబ్రియెల్ తుఫాను కారణంగా సంభవించిన నష్టం నుంచి దేశం కోలుకోవడం ప్రారంభించినందున న్యూజిలాండ్ మంగళవారం అత్యవసర పరిస్థితి నుంచి బయట పడనుంది. ఈ విషయాన్ని అత్యవసర నిర్వహణ మంత్రి కీరన్ మెక్‌అనుల్టీ సోమవారం ప్రకటించారు.

గాబ్రియెల్ నార్త్ ఐలాండ్ అంతటా వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఫిబ్రవరి ప్రారంభంలో దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఈ దుర్ఘటనల్లో 11 మంది మరణించారు. అధ్వాన్నంగా దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వ సాయం కొనసాగుతుందని మెక్‌అనుల్టీ చెప్పారు. దేశంలోని పలుప్రాంతాల్లో తుఫాను సృష్టించిన బీభత్సం పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడలదేని ఆయన పేర్కొన్నారు.

## అరబ్ అసమ్మతివాది మరణశిక్షకు కోర్టు సమర్థన

దుబాయ్ - 2018లో సైనిక కవాతులో 25 మందిని చంపిన దాడి సహా అరబ్ వేర్పాటువాద బృందానికి నాయకత్వం వహించినందుకు దోషిగా తేలిన స్వీడిష్ ఇరాన్ ద్వంద్వ జాతీయుడికి ఇరాన్ సుప్రీం కోర్టు మరణశిక్షను సమర్థించింది. ఈ మేరకు దేశ రాష్ట్ర మీడియా ఆదివారం తెలిపింది. 2020లో ఇరాన్ తన భద్రతా దళాలు స్వీడన్‌కు చెందిన హబీబ్ ఫరజోల్లా చాబ్‌ను టర్కీలో అరెస్టు చేసి టెహ్రాన్‌కు తీసుకెళ్లాయని, అతను ఎక్కడ లేదా ఎలా పట్టుబడ్డాడో చెప్పకుండానే చెప్పింది.

## రెండు పడవలు బోల్తా: 8 మంది మృతి

లాస్ ఏంజిల్స్ - దక్షిణ-మధ్య అమెరికా నుంచి పెద్ద సంఖ్యలో వలసదారులు రహస్యంగా అమెరికా సరిహద్దులు దాటుతున్న సమయంలో హఠాత్తుగా రెండు పడలు బోల్తా పడడంతో ఎనిమిది మంది మృతి చెందారు. పడవల్లో ఉన్నవారెవరూ ప్రాణాలతో బయటపడలేదు. అయితే సరిహద్దు భద్రతాదళం ఆ ప్రాంతానికి చేరుకునేసరికి కొందరు బీచ్‌ను విడిచిపెట్టి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఈ రెండు పడవలు అనుమానిత స్మగ్లింగ్ పడవలుగా చెబుతున్నారు.

## అమెరికాతో ఖైదీల ఒప్పందం: ఇరాన్



టెహ్రాన్ - ఇరాన్-అమెరికా మధ్య ఖైదీల మార్పిడికి సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి హెూస్సేన్ అమిరా బ్డొల్లాహియాన్ ఆదివారం స్టేట్ టివితో మాట్లాడుతూ, మార్పిడి త్వరలో జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.. "ఇరాన్, యుఎస్ మధ్య ఖైదీల మార్పిడి సమస్యకు సంబంధించి ఇటీవఒప్పందానికి వచ్చామని,ఒప్పందం అమలులో యుఎస్ వైపు నుంచి వచ్చే స్పందనకు అనుగుణంగా తాము ప్రతిస్పందిస్తామని ఆయన చెప్పారు. తమ వైపు నుంచి అంతా సిద్ధమేనని, అమెరికానే స్పందించాల్సి ఉందని పేర్కొన్నారు. అమిరబ్డొల్లాహియాన్ వ్యాఖ్యలపై రాయిటర్స్ చేసిన వ్యాఖ్యకు వైట్ హౌస్ వెంటనే స్పందించలేదు. ఇరాన్‌లో ఉన్న అనేక మంది అమెరికన్లలో ఒకరు సియామాక్ నమాజీ, ద్వంద్వ %ఖూ%-ఇరానియన్ పౌరసత్వం కలిగిన వ్యాపారవేత్త, ఇతను గూఢచర్యం మరియు %ఖూ% ప్రభుత్వానికి సహకరించినందుకు 2016లో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. ఇరానియన్-అమెరికన్ వ్యాపారవేత్త ఎమాద్ షార్గీ టెక్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు 2018లో మొదటిసారిగా అరెస్టయ్యాడు, ఇరాన్‌లో కూడా జైలు పాలయ్యాడు. ఇరాన్-అమెరికన్ పర్యావరణవేత్త మొరాడ్ తహబాజ్ కూడా బ్రిటిష్ పౌరసత్వం కలిగి ఉన్నాడు. ఖైదీల విడుదల కోసం టెహ్రాన్, వాషింగ్టన్ మధ్య జరిగిన పరోక్ష చర్చల పరంపరలో రెండు ప్రాంతీయ దేశాలు పాల్గొన్నాయని ఇరాన్ వర్గాలు రాయిటర్స్‌కి తెలిపాయి.

సంవత్సరాలుగా, టెహ్రాన్‌లో డజనుకు పైగా ఇరానియన్లను విడుదల చేయాలని కోరింది. ఇందులో ఏడుగురు ఇరానియన్-అమెరికన్ ద్వంద్వ జాతీయులు, శాశ్వత ఇరాన్ రెసిడెన్సీ ఉన్న ఇద్దరు ఇరానియన్లు, చట్టపరమైన హెూదా లేని నలుగురు ఇరానియన్ పౌరులున్నారు.

డజన్ల కొద్దీ ఇరాన్ ద్వంద్వ జాతీయులు, విదేశీయులను కలిగి ఉన్న ఇస్లామిక్ రిపబ్లిక్, ఇతర దేశాల నుంచి రాయితీలు పొందేందుకు ప్రయత్నించడానికి వారిని అరెస్టు చేసినట్లు హక్కుల కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఈ అభియోగాన్ని ఇరాన్ తోసిపుచ్చింది.

## ముగిసిన చైనా పార్లమెంట్ వార్షిక సమావేశాలు

బీజింగ్ - అధ్యక్షుడిగా, మిలిటరీ అధిపతిగా మూడోసారి మరో ఐదేళ్ల ఐదేళ్ల పదవీకాలాన్ని ప్రారంభించిన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ సోమవారం తన నేతృత్వంలోని పాలక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సిపిసి) నాయకత్వాన్ని సమర్థించాలని పిలుపునిచ్చారు. చైనా శాసనసభ, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) వార్షిక సమావేశ ముగింపు సందర్భంగా మాట్లాడిన ఆయన నాయకత్వాన్ని, పార్టీ పధాన విధాన సంస్థ అయిన సెంట్రల్ కమిటీ కేంద్రీకృత, ఏకీకృత నాయకత్వాన్ని సమర్థించాలని నొక్కి చెప్పారు. పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్‌ను గత వారం ఆమోదించినట్లే పార్టీ కోర్ లీడర్‌గా పరిగణనలోకి వస్తారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ హైకమాండ్ అధ్యక్షుడిగా, అధిపతిగా ఉన్నారు.

## సెంట్రల్ మెక్సికో బార్ కాల్పులు: 10 మంది మృతి

అపాసియో ఎల్ గ్రాండే - మెక్సికోలోని సెంట్రల్ స్టేట్ గ్వానాజువాటోలోని బార్‌లో జరిగిన సామూహిక కాల్పుల్లో కనీసం 10 మంది మరణించారు. మరో ఐదుగురు గాయపడినట్లు అధికారులు ఆదివారం తెలిపారు. రాత్రి 11 గంటల తర్వాత దాడి జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం శనివారం (ఉదయం 5 గంటలు) ఎల్ ఎస్టాడియో" బార్‌లో సెలయా, క్వెరెటారో నగరాలను కలిపే హైవే వెంబడి బార్‌లోని కస్టమర్లు, ఉద్యోగులపై సాయుధుల బృందం విరుచుకుపడి కాల్పులు జరిపింది.

మృతుల్లో ఏడుగురు పురుషులు, ముగ్గురు మహిళలున్నారని అధికారులు తెలిపారు.

గ్వానాజువాటో సంపన్నమైన పారిశ్రామిక ప్రాంతం. మెక్సికోలో అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలకు నిలయం. ఇక్కడ వారు మాదకద్రవ్యాల అక్రమ రవాణ, ఇంధన దొంగతనాలను నిర్వహిస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఉసిరిలో నారింజ పండ్ల కన్నా 20 శాతం ఎక్కువ పోషకాలు ఉంటాయి. చర్మపు ముడుతలను నివారిస్తుంది. ఖాళీ కడుపుతో ఉసిరిని తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో ంచిదని డాక్టర్లు చెబుతున్నారు .



# ఫైబర్ ఫుడ్స్‌తో అధిక బరువుకు చెక్



వయసు పెరుగుతున్న కొద్దీ బరువు పెరిగే ముప్పు పొంచి ఉంటుంది. 40ల్లోకి ప్రవేశించిన తర్వాత బరువు తగ్గే మార్గాల్లోనూ మార్పులు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. 40 ఏండ్ల తర్వాత శరీరంలో మజిల్ మాస కోల్పోయే క్రమంలో జీవక్రియల వేగం కూడా మందగిస్తుంది. అయితే జీవక్రియల వేగం పెంచేందుకు తోడ్పడే ఆహార అలవాట్ల ద్వారా మెటబాలిజంను మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. క్యాలరీలు తక్కువగా ఉండి విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండే పండ్లను నిరభ్యంతరంగా తీసుకోవచ్చని వీటి ద్వారా జీవక్రియల వేగం పెరిగి బరువు తగ్గవచ్చు. పండ్లను రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా తక్కువ సమయంలోనే స్లిమ్‌గా మారవచ్చు. ఇక ప్రకృతి అందించిన అద్భుతమైన ఫలాలు బెర్రీస్ సైజ్‌లో చిన్నగా ఉన్నా వాటి ఆరోగ్య ప్రయోజనాలు మెండు. రస్‌బెర్రీస్, బ్లాక్‌బెర్రీస్, బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి పండ్లలో ఎన్నో పోషకాలు ఉంటాయి. రోజువారీ ఆహారంలో బెర్రీస్‌ను భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యకర కొవ్వులు, ప్లాంట్ ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉండే తృణధాన్యాలు, సీడ్స్ అధికంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు. ఇవి బీపీని అదుపులో ఉంచి హార్ట్ రేట్‌ను నియంత్రిస్తాయి. ఇక తక్కువ క్యాలరీలతో కూడిన అవకాడోలు బరువు తగ్గడంలో సాయపడతాయి. ఈ సూపర్ ఫుడ్ ద్వారా అధిక బరువును తగ్గించుకోవచ్చు. రోజూ అవకాడోలు తినడం ద్వారా ఆకలి పెరగడంఓ పాటు కొలెస్ట్రాల్ లెవెల్స్ తగ్గుతాయి. ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కలిగిన అవిసె గింజలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. అవిసె గింజల్లో అధిక ఫైబర్, ప్రొటీన్, ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి.

## హెల్త్ డెస్క్

- డాక్టర్ పి.బాలాంబ

### ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్త పడండి

ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లోని ఒక వేరియెంట్ పేరే.. హెచ్3ఎన్2. ఇది ప్రాథమికంగా పందులలో కనిపించే వైరస్. కాలక్రమంలో మనుషుల్లోనూ గుర్తించారు. బహుశా, వాటికి దగ్గరగా పనిచేసే వ్యక్తులకు తొలుత వ్యాపించి ఉంటుంది. ఆ తర్వాత ఇతరులకూ విస్తరించి ఉండవచ్చు. నాలుగేండ్ల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దుర్మతను ఆరోగ్య సంక్షోభంగా ప్రకటించింది. హెచ్3ఎన్2 వల్ల బాధపడుతున్న వ్యక్తులలో జ్వరం, దగ్గు, గొంతు గరగర, ఒంటి నొప్పులు, వాంతులు, విరేచనాలు, తలనొప్పి, శ్వాస ఆడకపోవడం.. తదితర లక్షణాలు కనిపిస్తాయి. తుమ్ము, దగ్గు, స్పర్శ.. తదితర మార్గాలలో అంటుకుంటుంది కాబట్టి, సాధ్యమైనంత వరకూ జనసమూహాలకు దూరంగా ఉండాలి. మాస్క్ ధరించాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా మొహాన్ని ముట్టుకోకూడదు. ద్రవపదార్థాలు, మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. రోగ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# డయాబెటిక్ బాధితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డయాబెటిస్ బాధితులకు శుభ్రమైన తాగునీరే దివ్యౌషధమని నిపుణులు బలంగా వాదిస్తున్నారు. డయాబెటిక్ బాధితులు సాధారణంకంటే ఎక్కువ మోతాదులో నీరు తాగాలని సూచిస్తున్నారు. డయాబెటిస్ బాధితులు భోజనం చేసే ప్రతిసారి ముందుగా నీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఒకవేళ హోటల్‌కు వెళ్లినా ముందుగా నీరు అడిగి తీసుకొని తాగిన తర్వాతే భోజనం చేయాలని అంటున్నారు. అల్పాహారం తీసుకొనే సమయంలో దానితోపాటే నీరు తాగాలి. ఇలా ఎక్కవ సార్లు, ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. రోజూ తీసుకొనే ఆహారంలో నీటిశాతం అధికంగా ఉండే టొమాటోలు, పుచ్చకాయల వంటి పదార్థాలు అధికంగా ఉండేలా చూసుకోవాలి. వీటివల్ల నీటితోపాటు అవసరమైన ఫ్లూయిడ్లు కూడా శరీరానికి అందుతాయి.

డయాబెటిస్ బాధితులు నిత్యం తమవెంట నీళ్ల బాటిల్‌ను ఉంచుకోవాలి. ప్లాస్టిక్ బాటిల్ కాకుండా రీయూజబుల్ బాటిల్ అయితే మరీ మంచిది. బయటకు వెళ్లినప్పుడే కాకుండా ఇంట్లో ఉన్నప్పుడు కూడా సమీపంలోనే నీళ్ల బాటిల్ పెట్టుకోవాలి. అప్పుడు తరుచూ నీళ్లు తాగేందుకు అవకాశం ఉంటుంది. చాలామంది పనిలో పడి నీళ్లు తాగటం మర్చిపోతారు. అలాంటివారు ఫోన్లలో, స్మార్ట్ వాచీల్లో రిమైండర్లు పెట్టుకోవాలి. గంటకో, అరగంటకో గుర్తుచేసేలా రిమైండర్లు పెట్టుకొని నీళ్లు తాగాలి. తరుచూ సాధారణ నీరు తాగటం చిరాకు అనిపిస్తే అందులో నిమ్మకాయ, దోసకాయ, స్ట్రాబెర్రీ వంటి పండ్ల ముక్కలను కలుపుకొని తాగాలి. అప్పుడు అధికమొత్తంలో నీరు తాగేందుకు వీలు కలుగుతుంది. బాధితులు శరీరంలో నీటి శాతం ఎంత ఉన్నదో అప్పుడప్పుడైనా తెలుసుకోవటం చాలా ముఖ్యం. దీనివల్ల డీహైడ్రేషన్‌కు గురికాకుండా కాపాడుకోవచ్చు. ఇందుకోసం ప్రస్తుతం అనేక మొబైల్ యాప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.



## ఆరోగ్య చిట్కాలు

1 దీర్ఘకాలం వాయు కాలుష్యానికి లోనైన 40, 50 ఏండ్ల మహిళల్లో శరీర పరిమాణం, బరువు పెరిగినట్లు వెల్లడైందని జర్నల్ డయాబెటిస్ కేర్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.




2 జుట్టు రాలడం, చుండ్రులాంటి సమస్యలకు వేప ఔషధంలా పనిచేస్తుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు అపారం. ఇవి చుండ్రును దరిచేరనీయవు.



3 నిద్రించే ముందు ఆహారపు అలవాట్లను సరిచేసుకోవడంతో పాటు రోజూ తగినంత నీరు తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా కుంగుబాటు సమస్యలనూ అధిగమించి చక్కటి నిద్రను సొంతం చేసుకోవచ్చు.



చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డుని గెలుపొందిన 'ఆర్ఆర్ఆర్' చిత్ర బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డును సొంతం చేసుకోవడం భారతీయ సినీ చరిత్రలో అపూర్వ ఘట్టం. తెలుగు జాతితో పాటు దేశం గర్వించదగిన విజయమిది. శుభాకాంక్షలు. అలాగే డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరిలో ఆస్కార్ అవార్డుని సొంతం చేసుకున్న భారతీయ చిత్రం 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్ర బృందానికి నా అభినందనలు" - బాలకృష్ణ

భారతీయ సినీ చరిత్రలో నాటు నాటు ఒక సంచలనం. కోట్లాది భారతీయుల కల నెలవేరింది. ఆస్కార్ షార్ట్‌లిస్ట్‌కు నామినేషన్ దక్కించుకున్న తొలి తెలుగు సినిమాగా రికార్డు నెలకొల్పిన ఆర్ఆర్ఆర్.. ఇప్పుడు ఒరిజినల్ సాంగ్ విభాగంలో నాటు నాటుగానూ ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించింది. అలాగే షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రం కూడా ఆస్కార్ అవార్డును సొంతం చేసుకోవడంతో విశ్వవేదిక భారత కీర్తి పతాకం రెపరెపలాండింది.



# నాటునాటుకు ఆస్కార్

**డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరిలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'కు ఆస్కార్**

ప్రపంచ వేదికపై తెలుగు సినీ కీర్తి పతాకం రెపరెపలాడింది. ఖండాంతరాలకు వ్యాపించిన తెలుగోడి ప్రతిభకు ఆస్కార్ పట్టం కట్టింది. భారతీయ సినీ రంగంలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తూ తెలుగు పాట 'నాటు నాటు' సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్ పురస్కారాన్ని అందుకుంది. ఎమ్.ఎమ్ కీరవాణి, చంద్రబోస్ ఆస్కార్ అవార్డులు అందుకున్నారు. దీంతో లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ 'నాటు నాటు'తో దద్దరిల్లింది. ఈ అవార్డు ప్రకటనకు ముందు ఈ పాటను ప్రముఖ బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పరిచయం చేసి, అవార్డుల వేడుకకు హాజరైన వారికి ప్రత్యేకంగా వివరించడం విశేషం.



'నా మదిలో ఒకే ఒక కోరిక ఉండేది. అదే ఆర్ఆర్ఆర్ ఆస్కార్ కైవలం చేసుకోవాలని. ఈ సినిమా భారతీయులను గర్వపడేలా చేసింది. నన్ను ప్రపంచ శిఖరాగ్రాన నిలబెట్టింది. థ్యాంక్యూ కార్తికేయ. ఇలానే మరిన్ని చిత్రాలు చేసి ఇలాంటి ఘనతలు సాధ్యమయ్యేలా చేయాలి' అంటూ వేదికపై ఎమోషనల్ అయ్యాడు కీరవాణి. ఇక చంద్రబోస్ 'నమస్తే' అంటూ తెలుగులో చెప్పాడు. నాటు నాటు పాటను అనౌన్స్ చేయగానే రాజమౌళి, ఆయన భార్య రమా సంతోషంతో భావోద్వేగానికి గురయ్యారు. కార్తికేయ దంపతులతో కలిసి గంతులేశారు. నాటునాటు పాట రిచ్ నెస్ కు కారణం రమ అని రాజమౌళి కొనియాడారు. ఈ పాటకు ఆమె కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేశారు.



ఆస్కార్ వేదికపై రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ నాటు నాటు పాటను లైవ్‌లో పాడారు. వాళ్ల గొంతుకు అమెరికన్ నటులు పాదం కదిపారు. పాట పాడటం పూర్తికాగానే ఆడియెన్స్ స్టాండింగ్ ఓవియేషన్ ఇచ్చారు. 'నాటునాటు' కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.



'నాటు నాటు..' పాటకి ఆస్కార్ అవార్డు అనౌన్స్ చేయగానే థియేటర్‌లోని ఆర్ఆర్ఆర్ బృందం ఆనందంతో ఎగిరి గంతేసింది. రాజమౌళి దంపతులు ఉత్సాహంగా గంతులేయగా, అటు ఎన్టీఆర్, రామ్‌చరణ్ ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. ఒకరినొకరు కౌగలించుకుని అభినందనలు చెప్పుకున్నారు.







ఆస్కార్ వేదికపై ఎన్టీఆర్, రామ్ చరణ్, రాజమౌళి మెస్మరైజింగ్ లుక్‌లో అదరగొట్టారు. బాలీవుడ్ నటి దీపికా పదుకొణె తన అందంతో ఆకట్టుకుంది.

"ఆర్ఆర్ఆర్" చలన చిత్ర బృందానికి పేరు పేరున అందరికీ అభినందనలు. మరెన్నో గొప్ప సినిమాలతో విజయవంతంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.
- నందమూరి రామకృష్ణ



## భారతీయ చిత్రానికి తొలి ఆస్కార్.. బెస్ట్ షార్ట్ ఫిల్మ్ 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'

95వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ చిత్రం తొలి అవార్డును సొంతం చేసుకుంది. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేట్ అయిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఆస్కార్‌ను దక్కించుకుంది. ఈ మేరకు దర్శకురాలు కార్తికి గోన్‌సాల్వెస్, నిర్మాత గునీత్ మోంగ్కా.. అవార్డులను అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి, ప్రతిష్టాత్మక అవార్డును అందించిన అకాడమీ బృందానికి ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రస్తుతం ఈ డాక్యుమెంటరీ ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

# జోరుగా కొనసాగుతున్న ఇంటింటికీ తెలుగుదేశం


సూర్యాపేట పట్టణంలో


మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండలం రామతీర్థం గ్రామంలో

తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలు, మార్గదర్శనం లకు తోడు టిడిపి శ్రేణుల్లో మునుపెన్నడూ లేని ఉత్సాహం వెల్లివిరుస్తుండ తంతో కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతున్నది. పార్టీ చేపట్టిన సభ్యత్వాలకు సైతం విశేష స్పందన లభిస్తుంది. రానున్న ఎన్నికల నాటికి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో టిడిపి ప్రబలశక్తిగా రూపుదిద్దుకునే సూచనలు కన్పిస్తున్నాయి. టిడిపి పూర్వవైభవం చేకూర్చటమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేస్తున్నాయి.


మంథని నియోజకవర్గంలో


ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట మండలం కౌల్పూర్ గ్రామంలో


దామచర్ల మండలంలో


ముదిగొండ గ్రామంలో టిడిపిలో చేరికలు


హుజూర్ నగర్ పట్టణంలో


నర్సాపూర్ నియోజకవర్గం మూసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో


వైరా నియోజకవర్గ ఏనుకూరు మండలం బద్రు తండాలో


మధుర నియోజకవర్గం బ్రాహ్మణపల్లిలో


భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెంలో


అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో


మహబూబాబాద్ నియోజకవర్గం సామ్లాతండాలో

## విశిష్ట సేవలు అందించిన విజయ రామారావు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ మంత్రిగా పనిచేసిన కె.విజయరామారావు మృతికి టీడీపీ జాతీయ అధ్యక్షులు **నారా చంద్రబాబు నాయుడు** సంతాపం తెలిపారు. సిబిఐ డైరెక్టర్ గా, మంత్రిగా విజయ రామారావు విశేష సేవలు అందించారని కొనియాడారు. విజయ రామారావు కుటుంబ సభ్యులకు చంద్రబాబు నాయుడు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్ కె.విజయరామారావు మృతి పట్ల టిటిడిపి అధ్యక్షుడు **కాసాని జ్ఞానేశ్వర్** సంతాపం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారిగా, తెలుగుదేశం పార్టీ నేతగా, మంత్రిగా సేవలు చిరస్మరణీయం.

కె.విజయరామారావు మృతి చాలా భాదకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు **కింజరాపు అచ్చెన్నాయుడు** సంతాపం వ్యక్తం చేశారు. సిబిఐ డైరెక్టర్ గా, టీడీపీ పార్టీ మాజీ మంత్రిగా, శాసనసభ్యులుగా విజయ రామారావు విశేష సేవలు అందించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేవారు. విజయ రామారావు మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను.

మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్ కె.విజయరామారావు మృతి పట్ల టిడిపి జాతీయ కార్యదర్శి **నారా లోకేష్** సంతాపం. ఉన్నతాధికారిగా, తెలుగుదేశం పార్టీ నేతగా, మంత్రిగా సేవలు చిరస్మరణీయం.

మాజీ మంత్రి విజయ రామారావు మృతి విచారకరమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి **కంభం పాటి రామమోహన్** సంతాపం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ఉన్నతోద్యోగిగా అత్యుత్తమ సేవలందించారు. ఐపిఎస్ అధికారిగా, సిబిఐ డైరెక్టర్‌గా రాణించారు. శాసనసభ్యునిగా, మంత్రిగా కూడా ప్రజల మన్ననలు పొందారు.

మాజీ మంత్రి కె విజయ రామారావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. సిబిఐ డైరెక్టర్ గా, సిటీ కమిషనర్‌గా, పోలీసుశాఖ ఉన్నత పదవుల్లో రాణించారు. శాసనసభ్యునిగా, మాజీ మంత్రిగా సేవలందించారు. అటు అధికారిగా, ఇటు ప్రజా ప్రతినిధిగా విశేష సేవలందించారు. **మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, శాసనసభ్యునిగా సేవలందించిన విజయరామారావు మృతికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, అరవింద కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## దళితులకున్న కొద్దిపాటి భూమిని దూరం చేయొద్దు

-"ఇంటింటికి తెలుగుదేశం"లో బక్కని నర్సింహులు



గతంలో దళితులకు ఇచ్చిన కొద్దిపాటి భూమిని కూడా ప్రస్తుత పాలకులు దూరం చేయడంపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు మండిపడ్డారు. సోమవారం షాద్ నగర్ నియోజకవర్గ గ్రామాల్లో జరిగిన ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఊళ్లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న 147ఎకరాలను ప్రభుత్వం లాక్కుని కంపెనీలకు కట్టబెట్టిందని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీనిపై బక్కని నర్సింహులు మాట్లాడుతూ, " టిడిపి హయాంలో ఎన్టీఆర్, చంద్రబాబుల పాలనలో పేదల భూములను కంటికిరెప్పలా కాపాడారని, తర్వాత పాలకులు అసైన్డ్ భూములను, చివరికి భూదాన్ భూములను కూడా రియల్ ఎస్టేట్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని ఖండించారు. భూమిని దళితులకు దూరం చేయడం తల్లినుంచి బిడ్డను వేరుచేయడమేనని ధ్వజమెత్తారు. చంద్రబాబు కమ్మదనం గ్రామంలో 2సార్లు పర్యటించారని, అప్పటి వరల్డ్ బ్యాంకు అధ్యక్షుడు ఉల్ఫెన్ సన్ కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించి అప్పట్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేశారు. 820ఎకరాల్లో వనసంరక్షణ సమితులను ఏర్పాటుచేసి అడవుల పరిరక్షణతోపాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాల ఉపాధికి బాటలు వేశారని తెలిపారు. గురుకుల ఆశ్రమ పాఠశాల, బిటి రోడ్లు, వాటర్ ట్యాంకులు, పాఠశాల భవనాలు, పక్కా గృహాలు, రైతులకు ట్రాన్స్ ఫార్మర్లన్నీ టిడిపి ప్రభుత్వం ద్వారా వచ్చినవే అన్నారు. పేదలు, బడుగు బలహీనవర్గాలకింత మంచి చేసిన తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు శివకుమార్, నర్సింహులు యాదవ్, పెద్దింటి కుమార్, తదితరులు పాల్గొన్నారు.